# రూ. 53 లక్షల గంజాయి పట్టివేత

ఏపీ నుంచి పూణేకు తరలి వెళ్తున్న గంజాయి



భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ డొంకరాయి నుంచి మహారాష్ట్రలోని పూణేకు 210 గంజాయిని కారులో తరలిస్తూ ఉండగా భద్రాచలం ఆర్ టీ ఓ చెక్ పోస్ట్ వద్ద భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీం ఉన్నిసా బేగం సిబ్బంది కలిసి గురువారం పట్టుకున్నారు.పట్టుకున్న 210 కేజీల గంజాయి విలువ రూ 53 లక్షలు ఉంటుంది. గంజాయితోపాటు ఐదు లక్షల విలువ చేసే కారు రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని పట్టుకున్న భద్రాచలం ఎక్సైజ్ పోలీసులను సీఐ రహీం ఉన్నిసా బేగం, ఎస్సై అల్లూరి సీతారామరాజు సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డి, జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ జి గణేష్ అభినందించారు.


సూర్య దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...






శుక్రవారం 29, నవంబర్ 2024 8 పేజీలు




- జిల్లా నలుమూలాల నుండి కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలి
- ఎంపి వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా, మాజీ మంత్రి వనమా

## నేడు జరిగే దీక్షాదివాస్‌ను కార్యక్రమాన్ని
# జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ వచ్చుడో... కేసిఆర్ సచ్చుడో... అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ నిర్వహించిన అమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని పురస్కరించుకొని పార్టీ పిలుపుమేరకు ఈ నెల 29 న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావులు పిలుపునిచ్చారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నవంబర్-29 న నిర్వహించిన అమరణ నిరాహార దీక్షతో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో పాటు ఇతర పార్టీల నాయకులు ఐక్యంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. 2వ పేజీలో...

# గొంతు ఎండుతోంది సారూ..

- గిరిజన గ్రామాలలో తాగునీటికి కటకట
- మరమ్మత్తులకు గరైన సోలార్ నీటి ట్యాంకులు
- పాడైపోయిన చేతి పంపులు
- ఆర్ డబ్ల్యు ఎస్ అధికారుల నిర్లక్ష్య వైఖరి
- చెలిమల పైనే ఆధారపడుతున్న గిరిజనం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు అందించే సదుద్దేశంతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకం అమలు క్షేత్ర స్థాయిలో కనపడడం లేదు.అధికారుల నిర్లక్ష్య వైఖరితో మారుమూల గ్రామాల్లోని గిరిజనం గొంతెండుతోంది. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకులు మరమ్మత్తులకు గుర్తైనా బాగు చేయించే నాథుడే లేక ఆదివాసీ ప్రజలు తాగునీటి కోసం అల్లాడిపోతున్నారు. మంచినీటి కోసం మళ్ళీ చెలిమెలనే ఆశ్రయిస్తున్నారు. వివరాల్లోకి వెళితే చర్ల మండలం సుబ్బంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ గ్రామమైన క్రాంతిపురంలో గత నాలుగు సంవత్సరాల క్రితం రెండు సోలార్ నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. 2వ పేజీలో...



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో గల ఆజెయ్ ఆర్. ఎం.పి. ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ (6) బెడ్స్ ను ఏర్పాటు చేసి ఇష్టా రీతిన వచ్చి రాని వైద్యాన్ని అందించటం జరుగుతుంది అని గమనించి ఆర్.ఎం.పి. ని మందలించి, ఆసుపత్రి సీజ్ చేయటం జరిగింది.

# ఆర్ఎంపి వైద్యంపై డిఎంహెచ్ఓ సీరియస్

పక్కనే ఉన్న మెడికల్ షాప్ నందు మందులను పరిశీలించి, ఫ్రిజ్ లో ఉన్న వాటిని చూసి మెడికల్ షాప్ ఈ విధంగానేనా నడిపేదిని మందలించారు. అర్హులైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మి నడిపితే డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా ముయిస్తానని హెచ్చరించారు. తదనంతరం ప్రక్కనే ఉన్న ఆర్ జె ఆర్ హెర్బల్ క్లినిక్ తనిఖీ చేసి రోగులతో మాట్లాడి హెూమియో వైద్యమే చేయాలని, ఆలోపతిక్ వైద్యం అందిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు. 2వ పేజీలో...



ఆసుపత్రి సీజ్

# ఓపి ఉచితం..

- ఐపిపై 40 శాతం రాయితీ.. ల్యాబ్ లో 50% రాయితీ..
- దళారులకు చెక్..
- మార్వెల్ ఆసుపత్రి వైద్య సేవలు






ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: రోగులకు ఆర్థిక భారం పడకుండా, ఒక ఉన్నతమైన ఆశయంతో ఔట్ పేషంట్(ఓపి) సేవలు ఉచితం.. ఇన్ పేషెంట్(ఐపి)పై 40 శాతం రాయితీ.. ల్యాబ్ పరీక్షల్లో 50% రాయితీ కల్పిస్తున్నట్లు ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు పాత చాపల మార్కెట్ ఎదుట ఏర్పాటు చేసిన మార్వెల్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. వైద్య సేవలు అందించే డాక్టర్: పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి. పవన్ (ఎండి పీడియాటరీ), అందించే వైద్య సేవలు: న్యూరో సర్జరీ, న్యూరో ఫిజిషియన్, ఓ ఎఫ్ ఏం ఎస్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, అనస్థిష్య అండ్ క్రిటికల్ కేర్, ఆర్థోసర్జన్, యూరాలజీ కిడ్నీ సేవలు అందించనున్నారు. 2వ పేజీలో...

# నేడు జరిగే దీక్షాదీవాస్‌ను కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మొదటి పేజీ తరువాయి

10 జిల్లాలతో కూడుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు 33 జిల్లాలుగా ఏర్పాటు చేసి అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పక్కా భవనాలు నిర్మించి ప్రజలకు పరిపాలనను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆ కార్యాలయాల నుండి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజలకు అందించడమే కాకుండా రాష్ట్రంలో సుపరిపాలనను నిర్వహించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 33 జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి పక్కా భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. కొంతమంది కావాలని భవిష్యత్తులో కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు చేస్తామని అవాకులు, చెవాకులు పెలుస్తున్నారని అది అవివేకానికి నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. ఈ దీక్షా దీవాస్ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వరకు చేరుకొని అక్కడ కూడా పూలమాలలు వేయడం జరుగుతుందని అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పాలు, పండ్లు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అక్కడి నుండి తిరిగి పార్టీ కార్యాలయంలో దీవాస్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, నాయకులు మంతపూరి రాజుగౌడ్, మోరె భాస్కర్, అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఓపి ఉచితం..

మొదటి పేజీ తరువాయి

గుండె, షుగర్, బిపి, ఆస్తమా, టీబీ, పక్షవాతం, హెచ్ఐవి డెంగ్యూ, హెపటైటిస్, జ్వరం, పాముకాటు, యాక్సిడెంట్, స్ట్రోక్స్, పాయిజనింగ్ తదితర వ్యాధులకు వైద్యం చేయనున్నారు. 24 గంటలు ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్, వైద్య సదుపాయం, మెడికల్ ల్యాబ్, ఎక్స్ రే సౌకర్యం అందుబాటు లో ఉందని మేనేజ్మెంట్ గుర్రం సత్యనారాయణ తెలిపారు. ఆధునాతనమైన ఎన్ ఐ సీయూ, పి ఐ సి యు, టెరిటరీ కేర్ సెంటర్. నెలల బరువు తక్కువగా పుట్టిన పిల్లలకు అత్యాధునిక వైద్య సేవలు. నియో నెటాలజీ, పీడియాట్రి క్ డాక్టర్ సేవలు. పిల్లల ఊపిరితిత్తులకు, నరాల జబ్బులకు ప్రత్యేక చికిత్స. ఐసీయూ, వెంటిలేటర్, క్రిటికల్ కేర్, లాప్రో స్కోపిక్ ఆపరేషన్. స్పెషల్ రూమ్స్ అత్యవసర విభాగం.

# గొంతు ఎండుతోంది సారూ..

మొదటి పేజీ తరువాయి

కొన్నాళ్ళు బాగానే పని చేసినప్పటికీ అందులో ఒక ట్యాంక్ గత ఏడాది పగిలిపోయింది దీంతో నీరు ధారాపాతంగా కారిపోయి వృథాగా పోతుంది. పగిలిపోయిన ట్యాంకును మరమ్మత్తులు చేయించమని గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించామని, ప్రతిసారి గ్రామానికి వచ్చి ఫోటోలు తీసుకుని పై అధికారులతో సంప్రదించి సమస్య పరిష్కరిస్తారని చెప్పడమే తప్ప ఇప్పటివరకు ట్యాంకు మరమ్మత్తులు చేపించిన పాపాన పోలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కార్యదర్శికి ఎన్నోసార్లు చెప్పి విసిగిపోయి వాటర్ ట్యాంక్ కు తమకున్న పరిజ్ఞానంతో మరమ్మతులు చేశామని కానీ అది కూడా తాత్కాలికమే అయ్యి సమస్య మళ్ళీ మొదటికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఉన్న చేతిపంపులు కూడా పనిచేయకపోవడంతో తాగునీటి కోసం క్రాంతి పురం గ్రామస్తులు గ్రామ సమీపంలోని చెలిమలను ఆశ్రయించే పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగించే తాము పొద్దంతా కష్టపడి ఇంటికి వచ్చేసరికి చీకటి పడుతుందని ఆ చీకట్లోనే అడవిలోని చెలిమె వద్దకు వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు తెలుపుతున్నారు. శీతాకాలంలోనే తాగునీటికి కటకటగా ఉంటే ఎండాకాలంలో తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ఆర్ డబ్ల్యు ఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇప్పటికైనా గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని విడనాడి పగిలిపోయిన ట్యాంకు స్థానంలో కొత్త ట్యాంకును ఏర్పాటు చేసి గ్రామంలోని చేతిపంపులను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### శీతాకాలమే ఇలా ఉంటే ఎండాకాలంలో మా పరిస్థితి ఏంటి? ... సప్క రాంబాబు



మా గ్రామంలో వాటర్ ట్యాంకు పగిలిపోయి నీరు వృథాగా పోతుంది. చేతి పంపులు కూడా పాడయిపోవడంతో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. కూలి పనులకు వెళ్లి ఇంటికి వచ్చేసరికి చీకటి పడుతుంది. ఆ చీకట్లోనే చెలిమ దగ్గరకు వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటున్నాము. ఏ అధికారీ మా సమస్యను పట్టించుకోవడంలేదు

### కొత్త ట్యాకు ఏర్పాటు చేయాలి... సోడి రామకృష్ణ



మా సమస్యను గురించి కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు మా గోడును ఆలకించి పగిలిపోయిన నీటి ట్యాంకు స్థానంలో కొత్త ట్యాంకును ఏర్పాటు చేసి మా గ్రామానికి తాగునీటి సమస్య తీర్చాలి.

# ఆర్ఎంపి వైద్యంపై డిఎంహెచ్ఓ సీరియస్

మొదటి పేజీ తరువాయి





డబ్బు కోసం ఇష్టారీతిని పరీక్షలు, మందులు, చికిత్సలు చేయరాదని, మానవతా దృక్పధంతో వైద్య సేవలందించి నిరుపేదలను కాపడాలన్నారు. తరువాత మయూరి ఆసుపత్రిలో అభార్షన్లు జరుగుతున్నాయానే కంప్లైంట్ మీద తనిఖీ లు చేశారు. ఆపరేషన్ థియటర్, ల్యాబ్, మందుల షాప్ లను తనిఖీ జరిపారు. పి.జి. చెయ్యకుండానే బోర్డు ఎలా పెడతారని హెచ్చరించి, సంజాయాషి కోసం ఆదేశించారు. రిజిస్టర్లను పరిశీలించి నియమ నిబంధనలు పాటించకపోతే ఇష్టా రీతిన అభార్షన్లు జరిపినట్లు ఈ సారి కంప్లైంట్ వస్తే ఆసుపత్రిని మూసి వేస్తానని హెచ్చరించారు. జిల్లాలో గల ప్రైవేట్ ఆసుపత్రులు నియమ నిబంధనలు పాటిస్తూ నడపాలన్నారు. అనవసర టెస్టులు,ఇబ్బడి ముబ్బడిగా మందులు, చికిత్సలు అందిస్తున్నారని అన్నారు. ప్రజల నుండి కంప్లైంట్స్ వసున్నాయని ఈ తీరు మారాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవద్దని, మానవతా దృక్పధంతో సేవలు అందించాలని సూచించారు. ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపటం మంచిది కాదని, మంచి సేవలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సైదులు, (పిఓ, సి.హెచ్.ఐ) డాక్టర్ చందునాయక్, (పి ఓ, ఎన్ సి డి) డాక్టర్ రామారావు, డేమో సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆటోగ్రాఫ్ ఇచ్చే స్థాయికి ఎదగాలి..



గురుకురాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



### గురుకులాలను తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)-** విద్యార్థులు ఆటోగ్రాఫ్ తీసుకునే స్థాయి నుండి ఇచ్చే స్థాయికి ఎదగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గొల్లపూడి భానుమతి అన్నారు. గురువారం ఆమె మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే డిగ్రీ, జూనియర్ గురుకులం, సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం, గిరిజన బాలికల గురుకులం, కస్తూర్బా గాంధీ పాఠశాల, ఎస్టి, బిసి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె గురుకులాల్లోని వంట గదులు, సరుకుల నిల్వ గదులు, వసతి గదులను పలు రిజిస్టర్ లను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డైనింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. గురుకులాలలో సమస్యలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈసందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని. గురుకులాల విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అభ్యసించవచ్చన్నారు. ఆమె వెంట లీగల్ అడ్వైజర్ నిరంజన్ రావు,గురుకులాల ప్రిన్సిపాల్లు, ప్రత్యేక అధికారులు వార్డెన్లు, న్యాయశాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బీసిలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

### టిజి జెంకో అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) -** బీసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, విద్యుత్ సంస్థలలో మెరిట్ కమ్ సీనియారిటి కల్పించాలని టి.జి జెంకో అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కెటిపిఎస్ బిసి అసోసియేసన్ హాల్‌లో జరిగిన బిసిల ఆశాజ్యోతి మహాత్మజ్యోతి బాపూలే వర్ధంతి సభలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో వెనుకబడి ఉన్నారని అటువంటి బిసిల అభివృద్ధికై స్వాతంత్ర్యము రాకముందే పోరాడిన మొదటి వ్యక్తి పూలే అని తెలిపారు. భారతదేశంలో మొట్టమొదటిగా మహాత్మ అని ప్రజలచే బిరుదు పొందిన వ్యక్తి అని భారతదేశంలో మొదటి మహిళా పాఠశాల నెలకొల్పి తన భార్య సావిత్రిభాయి పూలేని మొదటి మహిళ టీచర్‌గా నియమించిన వ్యక్తి అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, పూలే రచనలు చదవి ఆ స్ఫూర్తితోనే రాజ్యాంగంలో రిజర్వేషన్లు పెట్టారని అంబేద్కర్‌కి పూలే గురువు అని పేర్కొన్నారు. సినియారిటిలో కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన హరికృష్ణ, లింగం వినోద్‌బాబు, తోట వెంకటేశ్వర్లు, బి.నరేందర్, కె.సతీష్, కె.సాంబయ్య, డి.నాగేశ్వరరావు, మహేందర్, కుమార్, శ్రీను, రామారావు, అనిల్‌కుమార్, సదానందం, రవికుమార్, శ్రీనివాస్, ఎ.శ్రీనివాస్, రామకృష్ణ, హేమంత్, జయచంద్ర, వీరస్వామి, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దీపకం పుస్తకాన్ని పంపిణి చేసిన పార్కుల గండి ప్రధానోపాధ్యాయుడు లావుడియా రవికుమార్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ సహకారంతో ఉపాధ్యాయులు రూపొందించిన ఉద్దీపకం పుస్తకాన్ని పార్కుల గండి బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ ప్రైమరీ స్కూల్ ల్లో మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్దీపకం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 రోజులలో ఆంగ్లభాష సంపన్నతను తెలిపే క్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ క్రమంలోనే ఈ ఉద్దీపకం పుస్తకం ద్వారా ఆంగ్లము, గణితం చదువులలో అగ్రస్థానంలో విద్యార్థులు ఉంటారన్నారు. ఈ పుస్తక పంపిణీ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం బాలకృష్ణారెడ్డి, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే జారే.. మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీను



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – ఇటీవల నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వాసం రాణి స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావును హైదరాబాదులో ఆయన చాంబర్ లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన వాసం రాణి శ్రీనివాస్‌ను అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. రైతులకు అన్నివేళలా అండదండగా ఉండాలని రైతుల సమస్యలకు పరిష్కార దిశగా పనిచేయాలని కమిటీ చైర్మన్ వాసం రాణి కి తెలిపారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వాసం వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారబోయిన శ్రీనివాసరావు,తదితరులు ఉన్నారు.

# మహాత్మా పూలే ఆలోచనా విధానంలో యువత నడవాలి

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** – మహాత్మా పూలే ఆలోచనా విధానంలో యువత నడవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం బీఎస్పీ జిల్లా కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే 134వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యెర్రా కామేష్ హాజరై మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిభాపూలే మహారాష్ట్రలోని పూణేలో 11 ఏప్రిల్ 1827న మాలి కులంలో జన్మించిన సంఘసంస్కర్త అని అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిలోద్ధరణకు కృషి చేశారని తెలిపారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని భావించి దేశంలో బాలికల కోసం 1848లో పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి గురువని అన్నారు. మూఢనమ్మకాలు,లింగ వివక్ష,సతీసహగమనం వంటి ఎన్నోదురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పూలేను గురువుగా ప్రకటించారని నేటి యువత పూలే రచనలు చదవి వారి ఆలోచనా విధానంలో నడవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు వీరు నాయక్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జెట్టి ఆనందరావు,బంటు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)** – ఇటీవల నూతనంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన వాసం రాణి శ్రీనివాస్ స్థానిక శాసనసభ్యులు జారీ ఆదినారాయణతో కలిసి తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ, పౌరసరఫరాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాసరెడ్డిని గురువారం ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన వాసం రాణి శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వాసు వేణు, సీనియర్ నాయకులు మారుబోయిన శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలి : నజీర్ అహ్మద్



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, ఇంతవరకు కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా అందలేదని తక్షణమే లాభాల వాటా నుండి రూ 5000లు చెల్లించాలని ఏఐటియుసి ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి ఎం డి నజీర్ అహమ్మద్ గురువారం ఒక ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే ఈఎస్ఐ అమలుకు కృషి చేయాలని యండి నజీర్ అహ్మద్ యాజమాన్యం ను డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో యాజమాన్యం అంగీకరించిన దాని ప్రకారం తక్షణమే జీవో నెంబర్ 22ను అమలుచేసి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా జేఏసీతో అయిన ఒప్పంధం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు లాభాల వాటా పంపిణీ సందర్భంగా సింగరేణి లొ పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 5 వేల రుపాయలు లాభాల వాట ఇవ్వడం జరిగింది. కాని ఇల్లందు ఏరియా లొ కెఓసి, జేకె సివిల్ కార్మికులకు కొంతమంది కి లాభాల వాటా చెల్లించలేదని వారికీ లాభాల వాటా వేంటనే చెల్లించాలని వారు యాజమాన్యంను కొరారు. ప్రతినెలా ఏడవ తేదీలోగా వేతనాలు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ కొన్ని సందర్భంలో పది నుంచి 20 తారీకు వరకు వేతనాలు చెల్లించడం లేదని, దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాల పెంపుద లకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జరిగే కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాలలో ఏఐటియుసి అగ్రభాగాన ఉంటుందని అందుకు కాంట్రాక్ట్ కార్మికులు అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోండి

### ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందండి

### సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)**– ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు పేర్కొన్నారు. మండలపరిధిలోని రాంపురంలో ది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ద్వార నిర్వహించ బడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వీరహనుమంతరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తూందని, బోనస్ పోందాలంటే తప్పని సరిగా ప్రభుత్వ నింబందనలను పాటించాలన్నారు. రైతులకు అందుబాటులో సహకార సంఘాల ద్వార ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగినదని, రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు ప్రభుత్వం ఇచ్చే బోనస్ ను పొందగలరని తెలియజేసారు. ఇప్పటికే పెనగడప, చాతకొండ ధాన్యం కొనుగొలు కేంద్రాల లో ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ ను వారి ఖాతలలో జమచేయటం జరిగిందని తెలిపారు. అలాగే ప్రభుత్వ మద్దతు ధర "ఏ " గ్రేడ్ కు రూ. 2320/– అలాగే "సి" గ్రేడ్ ధాన్యం నకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 2300/– లుగా ఉంటుందని, ఇదికాక సన్నరకం ధాన్యంనకు ప్రభుత్వం అధనంగా రూ. 500/– క్వింటాకు బోనస్ ఇస్తూందన్నారు. రైతులు ధళారుల ప్రమేయం లేకుండా నేరుగా దగ్గరలోని కొనుగొలు కేంద్రాలలో ధాన్యం ను అమ్మి మద్దతు దరను పొందాలని, తప్పని సరిగా నిబందనల ప్రకారం ధాన్యం తేమ శాతం 17% లో ఉండే లాగ రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. రైతులు సిబ్బందికి సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి ఏఓ రాజేశ్వరి, మానిటరింగ్ ఆఫీసర్ జయశ్రీ, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, మాజీ ఎంపీటీసీ నాగారాజు,పులిచర్ల విశ్వనాధం, కట్ట బుచ్చయ్య, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

# సింగరేణి గనుల కీర్తి ప్రతిష్టలను తెలిపే ప్రతీ కలను ఆవిష్కరించడం మా అదృష్టం





ఇల్లందు ఎం.ఎల్.ఏ కోరం కనకయ్య, జీ యం జాన్ ఆనంద్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కీర్తి ప్రతిష్టలను తెలిపే ప్రతీకలను స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆవిష్కరించడం తమ అదృష్టమని శాసనసభ్యులు కోరం కనకయ్య, జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పేర్కొన్నారు. స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఏర్పాటుచేసిన సింగరేణి కార్మికుల ప్రతీకలను ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ లి కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లోని కార్మిక పని విధివిధానాలను కనభరిచేలా విగ్రహాలను రూపొందించి ఇల్లందు పట్టణం లోని అనువైన ప్రదేశం ఆవిష్కరించడం జరిగిందని, ఆయా విగ్రహాలని ఏర్పాటు చేయడం ద్వారా సింగరేణి సంస్థ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిభింబించాలని, ఈ ప్రతికల ఏర్పాటు ఇల్లందు పట్టణ ప్రజల కోరిక మేరకు ప్రతిష్టాపన జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా బొగ్గు గనులకు పుట్టినిల్లు అయినటువంటి ఇల్లందు ఏరియా ఖ్యాతిని అందరికీ తెలియజేసేలా విగ్రహలను ఆవిష్కరించినందుకు జి.యం జాన్ ఆనంద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన పేరు చరిత్రమంగా ఎమ్మెల్యే అన్నారు. 130 సంవత్సరాల చరిత్ర గల ఇల్లందులో సింగరేణి వారు ఈ ప్రతీకలను ఏర్పాటు చేయాలని అనుకోలేదని, అయితే ప్రస్తుత జనరల్ మేనేజర్ ఈనెల చివరన పదవి విరమణ చేస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు గుర్తుంచుకోవాలన్న పట్టుదలతో పత్రికలను ఏర్పాటు చేశారని జిఎం అన్నారు. గని లోపల కార్మికులు డ్రిల్ వేసి బొగ్గులు తీసే ఈ పత్రికలు వచ్చి పోయే చూపరులను ఆకర్షిస్తాయని, అంతేకాకుండా కనుమరుగైపోతున్న ఇల్లందు పట్టణాన్ని సైతం గుర్తుంచుకునేలా ఆలోచనలను రేకెత్తిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఎంతో కష్టపడి ప్రతి కలను తయారుచేసిన శిల్పిని ఈ సందర్భంగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు.జి.ఎం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జివి మోహన్ రావు, డీజీఎం రవికుమార్ గుర్తింపు సంఘం తరపున బాలాజీ, ప్రాతినిధ్య సంఘం తరపున జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు విద్యా చందన తో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తహసిల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు పోడు భూములు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థలాల గుర్తింపు తదితర అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఇందుకుగాను ఆసక్తిగల యువతీ, యువకులను డేటా ఎంట్రీ కోసం నియమించుకోవాలన్నారు. తహసిల్దార్లు తమ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను ఉపయోగించుకోవాలన్నారు. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, కరకగూడెం, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, ఎంట్రీ ఆపరేటర్లు డేటా ఎంట్రీ చేసే సమయంలో అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఎంత సమయం పని చేశారు...? ఎన్ని దరఖాస్తులు ఎంట్రీ చేశారు...? అనే వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. చంద్రుగొండ, ములకలపల్లి, ఇల్లందు మండలాల్లో భూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని, తహసిల్దారులు తమ పరిధిలో ఏ ప్రాంతాల్లో ఎక్కువగా సెల్ ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు అందించాలని ఆదేశించారు. ఇల్లందు మండలం మామిడిగుండాల, లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లలో భూ సమస్యలపై నివేదికలు అందించాలని తహసిల్దారులను ఆదేశించారు. జిల్లాలో పోడు పట్టాలు మంజూరు అయ్యి పాస్ పుస్తకాలు పొందని గిరిజన రైతులను ఐటీడీఏ అధికారుల సమన్వయంతో గుర్తించి, ఆ జాబితాను జిల్లా అటవీ శాఖ అధికారి సూచనలతో పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, అలా చేయడం ద్వారా పేద గిరిజన రైతులకు లబ్ధి చేకూరుతుందని, ఆ దిశగా నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పూర్తి అయి లబ్ధిదారులకు మంజూరు అయినప్పటికీ ధ్రువపత్రాలు జారీ చేయనవి, పూర్తి అయి లబ్ధిదారుల ఎంపిక జరగని ఇళ్ల వివరాలతో పాటు ఏఏ మండలాల్లో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుబాటులో ఉన్నాయనే వివరాలను నివేదిక రూపొందించాలని సూచించారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థాపనకు అనువైన ప్రదేశాలు కొత్తగూడెం ల్, టేకులపల్లి, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల లో స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో గుర్తించి నివేదికలు అందించాలని భద్రాచలం, కొత్తగూడెం ఆర్డీవో లను ఆదేశించారు. బూర్గంపాడు మండలంలో అంబేద్కర్ నగర్ కాలనీ వరద ప్రభావిత ప్రాంతంలో పునరావసం కల్పించేందుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించాలని తహసిల్దారును ఆదేశించారు.

# గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్







**సుజాతనగర్, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో వేపలగడ్డలోని వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయ ప్రాంగణం, వంటగదులు, విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. కలిగే ఇతర ఇబ్బందులను గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాత్కాలిక భవనంలో గురుకుల విద్యాలయాన్ని ఏర్పాటు చేశామని పక్కా గృహం చేపట్టాలని కలెక్టర్ కు తెలుపగా వారం రోజుల్లో గురుకుల విద్యాలయానికి బిల్డింగ్ తోపాటు కావలసిన ఇతర సదుపాయాల ప్రతిపాదనలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం సుజాత నగర్ లోని జిన్నింగ్ మిల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పత్తిలో తేమశాతం,రేటు వంటి కొనుగోలు విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అధికారులు సమకూరుస్తున్న వసతులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు, గురుకుల విద్యాలయ ప్రిన్సిపల్ బ్యూలారాణి, ఏవో నర్మద, రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజన కార్మికులకు రూ.10వేల వేతనం పెంచాలి

### సిఐటియు ఆధ్వర్యంలో ఎంఇఓ కార్యాలయంలో వినతి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్ న్యూస్)–** మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ. 10వేల వేతనం పెంచాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు తగ్గట్లు మెనూ ఛార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం స్థానిక ఎంఇఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మహబూబ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన వాగ్దానం రూ. 10వేలు పెంచటానికి రాష్ట్ర ప్రభుత్వానికి టైమ్ సరిపోలేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు తెచ్చి ఎదురు పెట్టుబడి పెట్టి వంట ఏజెన్సీలు నిర్వహిస్తున్నప్పటికీ నాలుగు నెలలు ఐదు నెలలు బిల్లులు, వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంతో ఇంతో గౌరవ వేతనం పెంచినప్పటికీ కేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం ఒక పైసా ఈ 11 సంవత్సరాలు కాలంలో పెంచలేదని మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకపోగా పప్పు, బంగాళదుంపలు నూనెల రేట్లు విపరీతంగా పెంచి మధ్యాహ్న భోజన కార్మికులపై మోయలేని భారం మోడీ ప్రభుత్వం మోపిందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా నిర్ణయాలు తీసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని, మధ్యాహ్నభోజన కార్మికులకు ఏడాదిలో 10 నెలలు మాత్రమే వేతనం ప్రభుత్వాలు ఇస్తున్నాయని మిగతా రెండు నెలలకు కూడా వేతనాలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు తగ్గట్లు విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కోడిగుడ్లకు గ్యాస్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నన్ని నాగదుర్గ, యామిని, సీత, రాములమ్మ, కనక మహాలక్ష్మి, రమాదేవి, యశోద పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించండి

### ఐఎన్‌టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్ టీయు వైస్ ప్రెసిడెంట్ రజాక్ గురువారం యాక్టింగ్ జీఎం బి. రవీందర్ ను కోరారు.దీనిలో భాగంగా పీవీకే 5 లో ప్రతి రెండు సంవత్సరాలకు ఇచ్చే చలి కోట్లు సరిపడినంత ఏరియా స్టోర్ నుండి పంపించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులను ఎదురుకుంటున్నట్లు జీఎంకు తెలిపారు. అదేవిదంగా కోయగూడెం నుండి ఆర్ సి హెచ్ పి కి బొగ్గు లోడింగ్ వచ్చే టిప్పర్లను 5ఇంక్లైన్ రోడ్ నుండి కాకుండా వేరే రూట్‌కు డైవర్ట్ చేయడానికి తగిన ఏర్పాటు చేయాలనీ కోరారు. కార్మికుడు కారుణ్య నియామకం ద్వారా అన్ఫిట్ అయి కొడుకుకి డిపెండెంట్ ఉద్యోగానికి ఇంటర్వ్యూ కు వెళ్తే 10 వ తరగతి పాస్ సర్టిఫికెట్ తెస్తే ఇంటర్వ్యూ చేస్తామని అధికారులు చెపుతున్నారని, పది చదవని వారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ విషయమై ఐఎన్‌టీయుసి సెక్రటరి జనరల్ జానక్ ప్రసాద్ ఆ సర్క్యూలర్‌ను రద్దు చేయాలనీ సి అండ్ ఎండీ కు మెమోరాండం ఇవ్వడం జరిగినదని జీఎం కు వివరించారు.

# వసతి గృహాన్ని ఆకస్మిక తనికి చేసిన న్యాయమూర్తి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం మున్సిపాలిటీ వరిధిలోని రామవరంలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహం, ఎస్సీ ఉమెన్స్ హాస్టల్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ తనిఖీలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు రూ.12వేల జీవనభృతి ఇవ్వాలి





**అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట పట్టణంలో అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ, తాసిల్దార్ కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని, వ్యవసాయ కార్మికులకు జీవనభృతి కింద సంవత్సరానికి రూ. 12 వేలు అందజేయాలని, అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం మంజూరు చేయాలని, ఇంటి నిర్మాణానికి రూ. 10లక్షలు కేటాయించాలని, వృద్ధులైన వారికి వృద్ధాప్య పింఛను అందజేయాలని, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి వద్ద గిరిజనులు ఇతర పేదలు ఇంటి స్థలాల సమస్యని వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు కంగాల కల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కుంజా అర్జున్, గొంది లక్ష్మి, కంగాల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# సి యం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

### - రైతన్న మొహంలో చిరునవ్వు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 28 :** మండల పరిధి వాచ్యానాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భానోత్ చందూన్నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన ప్రకారం సొసైటీకి సన్న ఒడ్లు కొనుగోలు చేసిన రైతన్నల ఖాతాల్లో బోనస్ రూ,500 రూపాయలు వేసిన శుభ సందర్భంగా గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల చిత్రపటాలకు గ్రామ రైతులు మహిళలు పాలాభిషేకం కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చందూన్నాయక్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వాగ్దానాలు ఏమి అయితే చేశారో అవి ఒకదాని కొకటి చేసి చూపి స్తున్నారని ఆ ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందని చందు హర్ష వ్యక్తం చేశారు .గత బిఆర్ఎస్ పార్టీ పాలకులు ఎన్నో వాగ్దానాలు చేసి చేసిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కారని అటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని వారు మరొకసారి గుర్తు చేశారు ఈ ఐదు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంతా మేలే జరుగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద ల కృషి ఫలితం వల్లే ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి దూసుకుపోతుందని చందు తెలిపారు .అనంతరం గ్రామ రైతులు, ప్రజలు, మహిళలు సి యం రేవంత్ రెడ్డికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చందు నాయక్ బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనస్ నగదు రాకతో రైతుల్లో ఉత్సాహం

### -సిఎం రేవంత్ రెడ్డికి, ఎంయల్ ఏ రాగమయి ఫోటోలకి పాలాభిషేకం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** సన్న రకం బియ్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ.500 అందడంతో పెనుబల్లి మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఎడ్ల బంజర గ్రామ రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయి దయానంద్, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలోని ఐకేపి సెంటర్ లో సన్న వడ్ల బోనస్ ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామం లోని రైతులు కృతజ్ఞతగా సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాగమయిదయానంద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు, నాయకులు యడ్ల నరసింహారావు, బన్నే భద్ర య్య, గోపిశెట్టి వెంకటేశ్వరావు, సత్యనారాయణ,సుంకర నాగయ్య, పులి రాంబాబు, కంచు శ్రీను, దుర్గ, బన్నే కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పత్తి మిల్లులు సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

### - ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాసరెడ్డి



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర మండల పరిధిలోని దెందుకూరు అమరావతి జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్‌పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా మద్దతు ధర పత్తి కొనుగోలు చేస్తూ..రైతులకు భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు. తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనలు ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని ఈ సందర్భంగా పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తే స్థానిక పోలీసుల సమాచారం ఇవ్వాలని సూచించారు. మరిన్ని సీసీఐ కేంద్రాలను సందర్శించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మధిర మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు మాటూరు క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్ర చెక్పోస్ట్ ని తనిఖీ చేసి అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో మధిర తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు, ఆర్ఐ భాను ప్రకాష్, రెవెన్యూ సిబ్బంది తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆద్వర్యం లో బి. డి.ఎస్.విద్యార్థికి ఆర్థికసహాయం




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆద్వర్యం లో వైరా బ్రాహ్మణపల్లి కి చెంద బీడీఎస్ 4th ఇయర్ చదువుతున్న వరుణ్ శేఖర్ కు కాలేజ్ ఫీజ్ నిమిత్తం 6000/- రూపాయలను డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆర్థికసహాయం తో అందించటం జరిగింది . ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి అనేది ఎంతో పవిత్ర మైనది అని ఆర్థికం గా వెనుక బడి వైద్య విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులను దాతలు ఆదుకోవాలి అని తెలిజేశారు ఈకార్యక్రమము లో జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు ప్రెసిడెంట్ శ్రీకాంత్ తోటకుర సెక్రటరీ జాలా పుల్లారావు ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

## రైతు పండుగ




**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 28** కల్లూరు మండల పరిధి చిన్న కోరుకొండి, పోచవరం, చెన్నూరు, కల్లూరు సొసైటీ కార్యాలయాలలో శుక్రవారం రైతు ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో మండ లంలో పలు గ్రామాలలో ఉన్న సొసైటీ సంఘాలలో ఉన్న రైతన్నలు సొసైటీ చైర్మన్లు రైతు పండుగ ను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సెప్టెంబర్ 28వ , తారీకు నుండి సెప్టెంబర్ 30వ,తారీకు వరకు సొసైటీలో అర్హులైన ప్రతి రైతుకు ఏకకాలంలో రూ,2 లక్షల ఋణ మాఫీ ఉంటుందని ఈ ఖరీఫ్ సీజన్ నుండి సన్నవడ్లు పండించిన ప్రతి రైతన్నకు రూ, 500 బోనస్ సౌకర్యం తెలంగాణ రాష్ట్ర సర్కార్ కల్పించిందని, రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతన్నకు రూ,15000 చెల్లింపు కలదని, అతి త్వరలో కౌలు రైతులకు రూ ,12,000 రతెలంగాణ రాష్ట్ర సర్కారు చెల్లిస్తుందని పంట నష్టపోతే ప్రత్యక్ష బదిలీ ద్వారా అర్హులైన రైతన్నలకు 30 రోజుల్లో నేరుగా వారి వారి ఖాతా సొమ్ముకు బీమా సొమ్ము విడుదల చేయటం జరుగుతుందని జివిస్టి లేని వ్యవసాయం వ్యవసాయాన్ని రంగానికి అవసరమైన వస్తువులు కొనుగోలు పై వ్యవసాయ ఉత్పాదకాలపై జీఎస్టీ తొలగింపు చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఎరువులు, విత్తనాలు రైతు పంట సాగు కోసం సొసైటీ సంఘాలలో ఎరువులు విత్తనాలు అనునిత్యం అందుబాటులో ఉంటాయని మండలంలో గల పలు సొసైటీ చైర్మన్లు చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలో పలు సొసైటీల చైర్మన్లు సొసైటీ సీఈవోలు సొసైటీ సంఘాలలో ఉన్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల పిల్లలకు బుక్స్ పంపిణీ



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-** వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్ మిట్ట పల్లి నాగేశ్వరరావు అరుణ దంపతుల కుమార్తె స్వాతి రామకృష్ణ(USA) పెళ్లి రోజు పురస్క రించుకొని ఎస్సీ ఎస్టీ కాలనీలో ప్రాథమిక పాఠశాలలో ఐదు మూ డు తరగతుల పిల్లలకు బుక్స్ పెన్ను లు ఎరేజర్స్ స్కేల్ 40 మంది పిల్లలకు అందించారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు సెక్రటరీ అబ్బూరి రమేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు కౌన్సిలర్ బానోతు లక్ష్మీబాయి క్లబ్ సభ్యులు మిట్టపల్లి శివ నాగభూషణం మిట్టపల్లి వెంకటరమణ ఏడు నూతల బుచ్చి రామారావు ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి ఎన్ వాణిశ్రీ ఎస్ పద్మలత తదితరులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా జిల్లా పరి షత్ ముదిగొండ పాఠశాల అధ్వర్యంలో వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి అందించడం జర్గింది. ఈ పోటీలో ప్రథమ బహుమతి సాయి మెరిట్ విద్యార్థి కె .దివ్య( 9వ తరగతి), రెండవ బహుమతి జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల విద్యార్థి కొత్తపల్లి తేజశ్రీ (పదవ తరగతి) గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, కాంప్లెక్స్ సి ఆర్ పి వీరయ్య , వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు

### -జిల్లాస్థాయిలో టాలెంట్ లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు అభినందనలు.. ప్రధానోపాధ్యాయులు

### -జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో కారేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి నవంబర్28)మండలంలోని ఇటీవల జరిగిన సింగరేణి మండల చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మండలానికి చెందిన పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు.గురువారం జరిగిన జిల్లా కేంద్రంలోని నయాబజార్ కళాశాలో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టాలెంట్ పరీక్షలో(కారేపల్లి)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మాలోత్ చక్రధర్,కల్లేపల్లి లాస్య,వాంకుడోత్ ప్రవళికలు తృతీయ స్థానం బహుమతులను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాస రావు మండల విద్యాశాఖ అధికారి జయరాజు మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ రొట్టమాకురేవు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలిన వెంకటరెడ్డి విద్యార్థిని విద్యార్థులను టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



# రైతుల ఖాతాల్లోకి బోనస్....

-రైతు కళ్ళల్లో ఆనందం...., -ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

-తప్పుడు ప్రచారంతో రైతులను మోసం చేశారు,

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు



**కల్లూరు నవంబర్ 28(సూర్య న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సన్నరకం బియ్యం అందించాలనే సదుద్దేశంతో రైతులు సన్నరకం వడ్లను పండించేందుకు ప్రోత్సాహంగా క్వింటాకు 500 రూ.లు బోనస్ ఇస్తానని చెప్పడం ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే బోనస్ జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్ల చుట్టూ రైతులు తిరిగారని ఇప్పుడు రైతుల దగ్గరికే వ్యాపారులు వచ్చే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన రైతులకు ప్రభుత్వం రూ.500కు బోనస్ ఇస్తుండడంతో మిల్లర్లు, వ్యాపారులు అంతకుమించి రేటు పెట్టేందుకు ముందుకొస్తున్నారని అన్నారు. గతంలో తేమశాతాన్ని అడ్డం పెట్టుకొని మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేసి మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు బోనస్ పొందే విధంగా కృషి చేయవలసిన బిఆర్ఎస్ నాయకులు రైతులను తప్పు త్రోవ పట్టించారని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం విక్రయించకుండా తొందరపాటుతో దళారుల చేతుల్లో మోసపోయి పండించిన పంటను తక్కువ ధరకే అమ్ముకున్నందుకు రైతన్నలు బాధపడుతున్నారని అన్నారు. కానీ ప్రభుత్వాన్ని నమ్ముకుని సొసైటీలకు సన్నరకం వడ్లను విక్రయించిన రైతు ఖాతాల్లో మండలంలో ఇప్పటికే 10 కోట్లకు పైగా డబ్బులు జమకావటంతో ధాన్యం అమ్మిన రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. దళారులు క్వింటాకు సుమారు 1600 రూపాయలకే కొంటే ప్రభుత్వం మద్దతు ధర 2320 రూపాయలు బోనస్ 500 రూపాయలు కలిపి క్వింటాకు 2820 రూపాయలు జమ చేయడం జరుగుతుందని అన్నారు.

### గిట్టుబాటు ధర, బోనస్ కంటే రైతులకు ఇంకేమి కావాలి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు,రైతు దేవరపల్లి వెంకటేశ్వరరావు



రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ఆన్ లైన్ చేసిన మూడు రోజుల్లో గిట్టుబాటు ధర,మరో 2,3 రోజుల్లో బోనస్ ఇస్తుండడంతో రైతులకు ఆనం దమే కదా..!.నాకు బోనస్సే 5 ఎకరాలకు 132 క్విం టాల 80 కేజీలకు గాను 66,400 రూ.లు వచ్చాయి. రైతులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

### యాసంగి పంటకు పెట్టుబడిగా బోనస్ ఉపయోగపడుతున్నాయి

మట్టూరి స్టాలిన్, రైతు...



గతంలో ధాన్యం విక్రయిస్తే సకాలంలో డబ్బులు జమ అయ్యేవికాదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నా ఖాతాలో రెండు,మూడు రోజుల్లోనే గిట్టుబా టు ధర 12 ఎకరాలకి 6, 91, 360 రూపాయలు, బోనస్ 298 క్విం టాలకు 1,49,000 బోనస్ జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి పంటకు పెట్టుబడి సహాయంగా ఉపయోగపడుతున్నాయి.

# యాదవ కురమ వన సమారాధన విజయవంతం

**- భారీగా తరలివచ్చిన యాదవ కురుమ సోదరులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండల యాదవ, కురుమ కార్తీక మాస వన సమారాధన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల యాదవ,కురమ సంఘం ఆధ్వర్యంలో గురువారం నీలాద్రిశ్వర స్వామి ఆలయ సమీపంలోని వన సమారాధన అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం నుండి యాదవ కురమ పెద్దలు, నాయకులు, యాదవ, కురమ సోదరీ సోదరులు భారీగా తరలి వన సమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పలువురు యాదవ, కురమ సంఘం పెద్దలు మాట్లాడుతూ యాదవ, కురుమలు కలిసికట్టుగా ఉండి రాజ్యాధికారాలను పొందేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలు విద్యను అభ్యసించి వివేకం, జ్ఞానాన్ని పొందాలని తద్వారా రాజ్యాధికారాలు, ఉన్నత పదవులు పొంద వచ్చని సూచించారు. భగవాన్ శ్రీకృష్ణుడి వంశంలోని యాదవ కురమ కులాల చరిత్ర గొప్పదని తెలిపారు. తిరుమల వెంకన్న, తిరువనంతపురం అనంత పద్మనాభుని ఆలయాలను నిర్మించిన చరిత్ర యాదవులదని తెలిపారు. అంత గొప్ప చరిత్ర కలిగిన యాదవులు సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధపడాలని తెలియజేశారు. సమారాధన మహోత్సవంలో డీజే పాటలతో కోలాటాల నృత్యాలతో ఆడి పాడి బాల బాలికలు, యువతీ యువకులు సందడి చేశారు. యాదవ, కురుమ సోదరులు భారీగా తరలివచ్చి వన సమారాధన మహోత్సవాన్ని విజయవంతం చేయడం పట్ల నిర్వాహకులకు, యాదవ కురుమ సోదరులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి వెంకటేశ్వరరావు, దూదిమెట్ల బాలరాజు, కూరాకుల నాగభూషణం, చెక్కిలాల లక్ష్మణరావు, బుక్కా కృష్ణవేణి, కొప్పుల గోవిందరావు, పల్స శ్రీనివాసరావు, మేకల మల్లిబాబు, వీరబోయిన ప్రకాష్, బిత్తారి సింహాద్రి,నాగ సీతారాములు, చెన్ను కొండయ్య, మామిళ్ళ సత్యనారాయణ, గాయం తిరుపతిరావు, పాలగాని ఈశ్వర్, కర్రి కమలాకర్, తేల్ల రమేష్, కర్రి కుటుంబరావు, జంగాల రాఘవులు, ఎరగొర్ల జనార్ధన్, చెన్ను క్రిష్ణ,ఇతర యాదవ కురమ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# లారీ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలంలో లంకా సాగర్ క్రాస్ రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి పనిచేసి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లారీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో టీవీఎం విద్యార్థుల ప్రతిభ

**- జిల్లా ప్రథమ స్థానం సాధించిన మధిర టీవీఎం విద్యార్థులు**

**- టి వి యం స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వై. ప్రభాకర్**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**





విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతైనా ఉంటుందని మధిర పట్టణంలోని మెయిన్ రోడ్ లో గల టివిఎం పాఠశాల విద్యార్థులు నిరూపించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా నలుమూలల నుండి పోటీలు పాల్గొన్న స్కూళ్ల ను సైతం అధిగమించి ఖమ్మం నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నందు జరిగిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలలో స్థానిక టీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ లోజరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందనల కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో చక్కని ప్రతిభ చూపిన చిన్నార ులు సిహెచ్ సాయి గౌతమ్, షేక్ రిహాన్, షేక్ మహమూద్ లను ప్రత్యేకంగా అభినందిస్తూ వీరిని తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా చక్కగా రాణించి ప్రథమ స్థానం రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్‌కి నివాళి అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ..





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నిన్న గుండెపోటుతో మరణించిన పోటు ప్రసాద్ మృతదేహాన్ని మమత మార్చురీ నందు సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,వసంత లక్ష్మి.పోటు ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.వారి మరణం తీరని లోటని వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హేమంత్ రావు,నగర కార్యదర్శి జానిమియా,జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,జిల్లా మహిళ నాయకురాలు పోటు కళావతి తదితరులు పాల్గొన్నారు.


**SWARNA BHARATHI**
**INSTITUTE OF SCIENCE & TECHNOLOGY (SBIT)**
**UGC -Autonomous**
(Approved by AICTE, Affiliated to JNTUH, Accredited by NAAC with A+)
H No. 5-7-200/12, Pakabanda Street, Khammam,TS- 507002

**FACULTY RECRUITMENT**

Applications are invited from the eligible candidates for the position of Professors / Associate Professors / Assistant Professors in the Departments of **CSE, CSE (AI & ML), CSE (Data Science), ECE, EEE, English, Maths, Physics, Chemistry, MCA & MBA.**

**NON-TEACHING STAFF RECRUITMENT**

Accountants, Programmers, Technicians
Candidates with experience will be preferred

**Salary as per AICTE norms, interested candidates can send their resumes to principal@sbit.ac.in. within 10 days.**

**Dr. G. Raja Kumar,** M. Tech., Ph.D., **Principal** — **Sri G. Krishna,** M.Sc., M.Ed., **Chairman**

Place: Khammam — Date: 28-11-2024

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-వైద్య శాఖ పరిధిలో అవసరాల గురించి నివేదిక అందించాలి**

**- మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిసెంబర్ 6న జిల్లాలో జరిగే వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 6న ఉదయం 10-30 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యరోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ పని తీరు, మన దగ్గర ఉన్న వైద్య ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావే శంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండగ సభను విజయవంతం చేసేందుకు రైతులు కదలిరండి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మహబూబ్నగర్ జిల్లాలో శనివారం 30.11.2014 న జరుగుతున్న రైతు పండగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు పాల్గొననున్న సభకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మూడు మండలాలలో సంవత్సరంలో సుమారు ధాన్యం 47 లక్షల కింటాలు సిసిఐ ద్వారా 78 క్వింటాల పత్తి కొనుగోలు జరిగినట్లు తెలిపారు.సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా తెలిపారు.రైతులకు రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు.సంవత్సరం కాలంలో ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు సభలో వెల్లడించనుట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అనేక రకాలుగా లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు మండలాల నుంచి రైతులు,రైతు పండగ సభకు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దంపతుల హత్య పై సీపీ సమీక్ష



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నేలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం జరిగిన దంపతుల హత్య రాష్ట్రంలో కలకలం రేపింది. ఈ ఘటన పై ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సమీక్ష నిర్వహించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో హత్య వివరాల పై పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.హత్య కు సంబంధించిన వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు.కేసు పురోగతి గురించి ఆరా తీశారు.దర్యాప్తు ను వేగవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నింధుతుల కోసం ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సబ్ డివిజన్ పోలీసుల కు కేసు కు సంబంధించి పలు బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది.కేసు కు పురోగతి కోసం పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్,మురళీ లు. ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# సహకార గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు





**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

ఖమ్మం జిల్లా సహకార గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు సహకార సంఘం కార్యాలయంలో జరిగాయి. అధ్యక్షులుగా కొల్లిమర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షు లుగా పి శ్రీదేవి, కార్యదర్శిగా బి.ఏడుకొండలు, కోశాధికారిగా ఎస్ డి వి రామిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా సెంట్రల్ అసోసియేషన్ కోశాధికారి గంధం శ్రీనివాసరావు వ్యవహరించారు. అనంతరం నూతన సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో సొసైటీ బలోపేతానికి కృషి చేస్తామని గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**-సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి**

**-డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి**

**-డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.సమీక్ష లో అదనపు కలెక్టర్, మాట్లాడుతూ, ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యూ.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

# రైతు పండుగ మహాసభను జయప్రదం చేయండి



**–జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన ఒక సమావేశం లో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులతో కలిసి ఒక ప్రకటన చేశారు.మహబూబ్ నగర్ లో ఈ నెల 30వ తారీకు జరిగే ప్రజా పాలన విజయె ాత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ శ్రేణులను రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులను కోరారు.విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ లో జరిగే బహిరంగ సభకు ఖమ్మం జిల్లా నుండి రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని రైతు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాల్ని సమకూర్చడమే ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తున్నదని, ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని అదేవిధంగా రైతు భరోసా కూడా త్వరలోనే ఇస్తామని వ్యవసాయ యాంత్రికరణకు రైతు వ్యవసాయ సంక్షేమ అభివృద్ధి కోసం భారతదేశంలో మన రాష్ట్రంలోనే తొలిసారిగా రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయలు చొప్పున బోనస్ ఇస్తున్నామని ఈ చొప్పున ఎకరానికి సుమారు పదకొండు వేల దాకా రైతుకు లబ్ది చేకూరుతుందని, ట్రాక్టర్లు ఇంకా వ్యవసాయ పనిముట్లకు కూడా రాయితీ కల్పిస్తామని రైతుని రాజు చేయటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు గత 10 ఏళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల భూములు అడ్డగోలుగా లాక్కొని ఈ రోజున మాయమాటలు చెబుతూ గిరిజనులను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని కమిషన్లకు కక్కుర్తి పడి కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నీటి పాలు చేశారని రాష్ట్రంగా అప్పుల రాష్ట్రంగా మార్చారని వడ్డీకి నెలకు 6500 కోట్ల రూపాయలు కట్టాల్సి వస్తుందని టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి వల్ల 20వేల కోట్ల రూపాయల విలువగల బియ్యం డబ్బులతో మిల్లర్లు ప్రభుత్వ సొమ్ముతో వ్యాపారం చేసుకుంటున్నారని అనర్హులకు కూడా రైతు భరోసా ఇవ్వటం వల్ల వేలకోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్,ఎస్సి రాష్ట్ర కన్వీనర్ దర్జి చెన్నారావులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే 134వ వర్ధంతి వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.
ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శ్రేణులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... పూలే అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతోపాటు మహిలోద్ధరణకు కృషి సల్పిన మహనీయుడని,1873 లో సెప్టెంబర్ 24న, పూలే అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి "సత్యశోధక్ సమాజ్" (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశారని,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసి ఈ సంఘంలో అన్ని మతాలు,కులాల ప్రజలు చేరవచ్చని, లాంగ్రేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక వ్యక్తిగా పరిగణించబడ్డారని, వారు, వారి భార్య సావిత్రీబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని,వారు మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి గాంచి విద్య విస్వీకరణను సమర్ధించిన మొదటి సంస్కర్త అని కొనియాడి మనం అందరం వారు చూపిన సేవా బాటలో పాయనిచాలని అదే మనం వారికిచ్చే నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, మలీదు వేంకటేశ్వర్లు, బ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,బోజెడ్ల సతీష్,జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, కమతం రామక్రిష్ణ, మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, చల్లా ప్రతిభారెడ్డి,నగర కాంగ్రెస్ ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహరావు, నగర కాంగ్రెస్ నాయకులు వాసిం భాయ్, ఐ ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు ఫజల్ ,మహమూద్, రజి భాయ్, గడ్డం వెంకటయ్య, నకారపు వేంకటేశ్వరరావు, రమణ, భూక్యా సురేష్ నాయక్, రాకేష్, వీరయ్య గౌడ్,మున్నా,ముజాహిద్దీన్,జయప్రకాష్ నాయుడు, యశ్వంత్, లక్ష్మి , చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో ఇరువురికి గాయాలు...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**



మండలంలోని తనికెళ్ళ గ్రామంలో గల యూనియన్ బ్యాంక్ జాతీయ రహదారిపై సాయంత్రం జరిగిన రోడ్ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివ రాలు మండలంలోని తీగలబంజర గ్రామానికి చెందిన వాంకుడో తూ.కృష్ణ,పెద్దరాం పురం గ్రామానికి చెందిన నరేందర్, శా0తినగర్ కు నజీర్ అనే యువకులు బైక్ పై కొణిజర్ల నుండి ఖమ్మం వెళుతున్న క్రమంలో వెనుక నినుండి అదే క్రమంలో వెళుతున్న లారి డీ కొనటంతో ప్రమాద0 జరిగినట్లు స్ధానికంగా వున్నవారు తెలిపారు. రోజు వారిగా పాత ఇనుప కొట్లోపనిచేసే వీరు ఖమ్మం వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు స్తానికులు తెలిపిన ప్రకారం పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సమాచారం.

## కిష్టారం ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈవో దీక్ష.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**
గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టారం లో ఖమ్మం జిల్లా పరిషత్ సీఈఓ దీక్ష సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, పాం శాల పరిసరాలు పాఠశాల ఆవరణ మొత్తం తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనము చేశారు పాఠశాల ఆవరణలో కోతుల బెడద ఎక్కువగా ఉన్న కారణంగా పాఠశాలకు ఏర్పాటు చేయాలని, దీనిపై వెంటనే చర్యలు తీసుకొని సాధ్యమైనంత తొందరగా పని పూర్తి చేయా లని సింగరేణి పిఓ కు ఆమె ఆదేశించారు. టైల్స్ వేయించాలని ఎం డిఓ కు ఆదేశించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగి విద్యార్థులతో సందడి సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి నక్క రాజేశ్వర్రావు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సమద్, మొహమ్మద్ రియాజుద్దీన్, రత్నాకర్ ,వెంకటేశ్వరరావు, కళావతి, నాగరాజు, నాగేశ్వరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు బీ ఆర్ ఎస్ జిల్లా కేంద్రంలో ఘనంగా దీక్ష దివస్

**–తెలంగాణ సమాజానికి చాటే విధంగా ఘనంగా నిర్వహించుకుందాం**

**– ఎం ఎల్ సి, జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం చేసిన మహానాయకులు కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన నవంబర్ 29, 2009న కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను మరొక్కసారి గుర్తు చేసుకుంటూ బీ ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు రేపు 29న ఖమ్మం జిల్లా కేంద్రంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎం ఎల్ సి, జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు తాతా మధు సూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. గురువారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశం లో వారు మాట్లాడారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే శుభదినం నవంబర్ 29 వ తేదీన చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కేసీఆర్ తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసిన సందర్భాన్ని గుర్తు చేసుకు ంటూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించే విధంగా నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలో వివిధ కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఆయా వివరాలు.. దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం. పెవిలియన్ గ్రౌండ్‌లో గల తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద ఘన నివాళులు.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగ ణంలో రోగులకు పండ్లు పంపిణీ.. తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయన ున్నట్లు తెలిపారు. – అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ యొక్క చారిత్రక సంఘటనలు తెలంగాణ ఉద్యమ కారులు, పార్టీ ముఖ్య నాయకులు క్యాడర్ కి వివరిస్తారు. మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రమతి, బీ రెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖామర్, రూలర్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, శీలంశెట్టి వీరభద్రం, తోట వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగన్న బోయిన సతీష్, గొట్టేముక్కుల శీను, ఆసిఫ్, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోదకాలు(ఫైలేరియా) బాధితులకు 10,000 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి

### -ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో బోదకాలు (ఫైలేరియా) వ్యాధిగ్రస్తులు చాలామందికి పెన్షన్లు రావట్లేదని వారందరికీ పెన్షన్ వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు డిమాండ్ చేశారు. ఈరోజు తిరుమలాయపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిల్వర్ సాహెబ్ గారికి వినతిపత్రం ఇచ్చి ఈ విధంగా మాట్లాడుతూ బోదకాలు ఫైలేరియా బాధితులకు ఉచితంగా మందులు, దోమతెరలు, వికలాంగులుగా గుర్తించి సదరం సర్టిఫికెట్లు ఇవ్వాలని.పరీక్షలు, దోమలు కుట్టకుండా పుట్టకుండా చేయాలని. తిరుమలాయపాలెం మండలంలో ఆసరా పెన్షన్లు రాని వృద్ధులు, వికలాంగులు. ఒంటరి మహిళలు. గీత, చేనేత, వ్యవసాయ కార్మికులకు పదివేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. బోదకాలు బాధితులతో పాటు ఇతర పెన్షన్ దారులకు అందరికీ పెన్షన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని. లేనియెడల ప్రజా పోరాటాలు చేస్తామని తిమ్మిడి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోదకాలు బాధితులు బొర్రాజు పార్వతమ్మ. పేర్ల సౌనమ్మ. గొర్రెపాటి నాగమ్మ. దారముల వెంకన్న. బొల్లం పిచ్చమ్మ. బల్లం విజయ. గొర్రెపాటి వీరయ్య. గొర్రెపాటి రామచంద్రు. తిమ్మిడి రఘుబాబు. జిల్లా నాగమణి. తిమ్మిడి రజిత. గొర్రెపాటి ధనమ్మ. పులి పల్లుల వెంకటమ్మ. బుర్ర విజయ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల చలో హైదరాబాద్

**- డిసెంబర్ 1 జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి**

**- మాల మహానాడు రాష్ట్ర కోకన్వీనర్ గోపోజి రమేష్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
తిరుమలాయపాలెం మండల కేంద్రములో మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు పప్పుల ప్రసాద్ అధ్యక్షతన గోడ పత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ గోపోజు రమేష్ , మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కో కన్వీనర్ మరియు పాలేరు ఇన్చార్జి గుమ్మడి కనకరాజు పాల్గొన్నారు. గోపోజు రమేష్ మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖు నాడు హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరగబోయే మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సభ సక్సెస్ కావాలంటే ప్రతి మాలపల్లి నుండి ప్రతి మాల మహానాడు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి హైదరాబాదుకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. గుమ్మడి కనకరాజు మాట్లాడుతూ రేపు డిసెంబర్ నెల 1 ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి భారీ బహిరంగ సభను విజయవంతం చేయుటకు నియోజకవర్గంలో దాదాపు ఎక్కువ గ్రామాలకు గ్రూప్ మీటింగ్ ద్వారా సమాచార ఇవ్వటం జరిగిందని అన్నారు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ రేపు డిసెంబర్ ఒకటో తారీఖు నాడు హైదరాబాద్ లో జరుగు మాల మహానాడు మీటింగుకు పెద్దలు కూడా ఉద్యోగస్తులు వ్యాపారులను కూడా సహకారం అందించి వెహికల్స్ కు సపోర్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు పప్పుల ప్రసాద్ ప్రధాన కార్యదర్శి కాశిమళ్ల మహేందర్ నాథ్ పల్లి నాగయ్య కాశీ మల్ల కనకమ్మ మరియు పిండి ప్రోలు నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ కలిసి పాల్గొన్నారు

## విజయవంతంగా జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

### -బిజిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతలకు బహుమతులు ప్రదానం



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు నయా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. మండల స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్టులో ప్రథమ స్థానం పొందిన వారు జిల్లా స్థాయికి హాజరయ్యారు. జిల్లా స్థాయి ప్రశ్నపత్రాలు మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని వెలికి తీయడానికి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థి దశలోనే శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవడం వలన మూఢ నమ్మకాలకు దూరంగా ఉండి, దేశ ప్రగతికి తోడ్పడటాలని సూచించారు, జిల్లా స్థాయి పోటీ పరీక్షలకు దాదాపు అన్ని మండలాల నుండి 240 మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఆయా విభాగాల వారిగా పరీక్ష, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు. ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ - టివిఎం జీహెచ్ ఎస్ మధిరద్వితీయ - జెడ్పీ ఎస్ఎస్ జల్లేపల్లి, తృతీయ - ఎన్ఎస్ సి ఖమ్మం,ప్రభుత్వ తెలుగు మీడియంలో ప్రథమ- జెడ్పీ ఎస్ఎస్ అడసర్లపాడు, వేంసూరు మండలం, ద్వితీయ - జెడ్పీ ఎస్ఎస్ మహాదేవపురం, మధిర తృతీయ - జెడ్పీ ఎస్ఎస్ గుబ్బగుర్తి, కొనిజర్ల, బహుమతులు గెలుచుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలోప్రథమ -జవహర్ నవోదయ, పాలేరద్వితీయ - టిజి ఆర్ఎస్ గర్ల్స్ వైరాతృతీయ - టిజిఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ కల్లూరుప్రైవేట్ పాఠశాలల నందుప్రథమ -హార్వెస్ట్ స్కూల్, ఖమ్మంద్వితీయ - గీతాంజలి ఖమ్మంతృతీయ - ఎస్ ఎఫ్ ఎస్ మధిర బహుమతులు పొందినారు వీరిలో ప్రథమ స్థానం పొందిన వారు డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ నందు జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు హాజరవుతారు అని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ మరియు రామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు శివన్నారాయణ,ఎల్ వి రెడ్డి, తాతా రాఘవయ్య, ఎస్వీఆర్ పురుషోత్తం, శ్రీరాములు,ఐలయ్య, సీతారామారావు, రామకృష్ణ,దాన్ బాస్కో, వెంకటేశ్వర్లు,ప్రవీణ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## వేపకుంట్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
నవంబర్ 28 రఘునాథ పాలెం మండలం వేపకు ంట్ల గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన గ్రామీణ లింకు రహదారులకు గ్రామ మండల కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర ˇమంలో మండల కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ దీప్లా నాయక్, జిల్లా కాంగ్రెస్ యస్సీ సెల్ నాయకులు అరివికట్ల ప్రేమ్ కుమార్, జిల్లా బీసీ సెల్ నాయకులు బండి నాగేశ్వరరావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, అరివీకట్ల సుధీర్, రేమల్ల రమేష్ బాబు, చవగాని రామారావు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పొత్తనబోయిన నాగరాజు, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాణోత్ నాగేంద్ర, గుణగంటి రామారావు, కొట్టే రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి యం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

### - రైతన్న మొహంలో చిరునవ్వు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 28 :**
మండల పరిధి వాచ్యానాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భానోత్ చందూనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వాగ్దానం చేసిన ప్రకారం సొసైటీకి సన్న ఒడ్లు కొనుగోలు చేసిన రైతన్నల ఖాతాల్లో బోనస్ రూ.500 రూపాయలు వేసిన శుభ సందర్భంగా గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల చిత్రపటాలకు గ్రామ రైతులు మహిళలు పాలాభిషేకం కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. అందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చందూనాయక్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వాగ్దానాలు ఏమి అయితే చేశారో అవి ఒకదాని కొకటి చేసి చూపిస్తున్నారని ఆ ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని చందు హర్ష వ్యక్తం చేశారు .గత బిఆర్ఎస్ పార్టీ పాలకులు ఎన్నో వాగ్దానాలు చేసి చేసిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కారని అటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదని వారు మరొకసారి గుర్తు చేశారు ఈ ఐదు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంతా మేలే జరుగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. అనంతరం సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద ల కృషి ఫలితం వల్లే ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి దూసుకుపోతుందని చందు తెలిపారు.అనంతరం గ్రామ రైతులు, ప్రజలు, మహిళలు సి యం రేవంత్ రెడ్డికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చందు నాయక్ బద్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్న శేషయ్య ఆశయాల సాధిద్దం...కుటుంబరావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యుస్)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో మంది పోరాటాలు చేశా గోరని వారిలో ఒకరైన చెరుకుమలి.చిన్న శేషయ్య మనమధ్య దూరమై 26 ఎడ్లు గడుస్తున్న ఆయన ఆశయాలు సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చేరుకుమల్లి.కుటుంబరావు అన్నారు .మండలంలోని చిన్నమునగాల గ్రామంలో శాఖకార్యదర్శి చింతనిప్పు. నరసింహారావు అధ్యక్షతన శేషయ్య 26 వ వర్ధంతి సభను గురువారం నిర్వహించారు.ముందుగా ఆయన స్థూపం వద్ద ,చిత్రపటానికి పూలపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబరావు మాట్లాడుతూ...ప్రజావ్యతిరేక వ్యతిరేకంగా ఏ ప్రభుత్వంమైన వ్యవహరిస్తే ఉర్కునేది లేదని ఏచ్చారించారు.ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యాన్ని సన్న,దొడ్డు అనే తేడాలేకుండా ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం,బేబి,రాధ,భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) చిన్న మునగాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ చెరుకుమల్లి చిన్న శేషయ్య 26వ వర్దంతి సభ శాఖ కార్యదర్శి కామ్రేడ్ చింతనిప్పు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ముందుగా చెరుకుమల్లి చిన్న శేషయ్య స్మారక స్తూపానికి చింతనిప్పు నాగేశ్వరరావు, చావా సురేష్ పూలమాల వేశారు హాజరైన పార్టీ కార్యకర్తలు అందరూ పూలు వేసి నివాళులర్పించారు.



అనంతరం వర్ధంతి సభను ఉద్దేశించి సిపి ఐ (ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన వరి ధాన్యం సన్న రకాలు, దొడ్డు రకాలు వేర్వేరు కేంద్రాలు పెట్టడం వల్ల రైతులకు ఇబ్బంది కలుగుతుందని కొనుగోలు కేంద్రంలో సన్న రకం, దొడ్డు రకం వరి ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని కోరారు.గత ప్రభుత్వంలో ఆసరా పెంక్షన్ లను గత రెండు సంవత్సర నుండి మంజూరు చేయలేదని ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలన్నీ నిరవేచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చేరుకుమల.పురుషోత్తం,శ్రావణి,కొల్లి. బేబి,రాధ,పాపగంటి.ఆశిర్వధం, శివ,మోహనరావు, రామారావు,నరసింహారావు,రాజేష్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ్ ముక్తి భారత్ కు ఎయిడ్ సంస్థ మద్దతు

## –డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ రహిత భారతదేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించిన నేపథ్యంలో పాలివివాహాలకు వ్యతిరేకంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సంస్థ ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు అవగాహన సదస్సులు జిల్లా యంత్రాంగం తో పాటు నిర్వహిస్తోంది

బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహముత్ భారత్ ప్రచారాన్ని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభించిన విషయం విధితమే అదే సమయంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కూడా జిల్లా స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పనిచేస్తున్న 250 కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవోల పార్ట్నర్లు జాతీయ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో ఎయిడ్ సంస్థ భాగస్వామిగా ఉంది.

బాల్యవివాహాలను నిర్మూలించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న బాల్ వివాహముక్తభారత్ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసింది దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం ఒక్కరోజే 25 కోట్ల మంది చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 50 గ్రామాలలో బుధవారం రాత్రి బాల్యవివాహాలకు వ్యతిరేకంగా మహిళలు




స్థానిక అధికారులు యూత్ అంతా కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారని ఇది జిల్లా వ్యాప్తంగా జరగాలని అప్పుడే బాల్యవివాహరహిత ఖమ్మం జిల్లాను మనం చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.బాల్య వివాహరహిత భారతదేశం అనే ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ కూడా ఇందులో భాగస్వాములు అయి మద్దతు తెలపాలని ఎవరైనా బాలివివాహం చేస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా డయల్ 100 కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. బాల్య వివాహం చేయడం అనేది శిక్షారమైన నేరం కాబట్టి ఇకపై ఏ ఆడపిల్ల కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు

# సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ చేస్తున్న ఐకెపి సిసి సావిత్రి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



సుదీర్ఘకాలం సేవలు అందించి, విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో విధులు నిర్వహించి ఎంతోమంది ప్రేమ అభిమానాలు సంపాదించి పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఉద్యోగిరాలు కొండబాల సావిత్రి సావిత్రికి ఏపిఎం అలివేలు మంగ ఆధ్వర్యంలో ఘనంగా సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 21 సంవత్సరం వివిధ ప్రాంతాల్లో సెర్ప్ ఉద్యోగిని విధులు నిర్వహించి పదవి విరమణ పొందడం సంతోషదాయకమైన తోటి ఉద్యోగురాలని వదులుకోవటం బాధగా ఉందని ఆమె పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ డి ఆర్ డి ఏ జిల్లా అధికారులు సూచించిన ప్రతి పనిలో ఆమె ఎంతో అంకితభావంతో పనిచేసి అందరికంటే ముందు పనిలో ముందుండేదని ఆమెతో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు గ్రామాలలో పొదుపు సంఘాలను పకడ్బందీగా నిర్వహించి గ్రూపులను ఎప్పటికప్పుడు సమన్వయం చేసి బ్యాంకు లింకేజీ శ్రీనిధి లోన్లు ఇప్పించి తిరిగి సకాలంలో చెల్లించే విధంగా కృషి చేశారు ఈ సందర్భంగా వివోఏలు ఆమెను ఘనంగా సత్కరించి ఆమెతో ఉన్న అనుబంధాన్ని పంచుకొని భావోద్వేగానికి లోనయ్యారు ఈ కార్యక్రమంలో ఏటీఎం అలివేలుమంగ, సీసీలు బెల్లం అనిత, రేణుక, బండ్ల నాగేశ్వరావు, జైపాల్, దేవ సుందరం, రవి, వివోఏలు వేల్పుల సుశీల, కమ్మ కోమటి రమాదేవి, మేకల కృష్ణవేణి, గోపోజు ఉపేంద్ర, ధనలక్ష్మి, కుసుమ, కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్

## – మాజీ ఎంపీ నామ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారధి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

# బడుగుల ఆశాజ్యోతి 'పూలే'

## – బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే గారి వర్ధంతి కార్యక్రమం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే గారి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఎస్పీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు మట్టే నాగేశ్వరరావు గారు పాల్గొని, మాట్లాడుతూ జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవమన్నారు. వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. మనువుచే రాయబడిన బ్రాహ్మణవాదు చట్టం మను స్మృతి అనేది మన అందరికీ తెలుసు.దీనివలన మన బహుజన సమాజం చదువు కు దూరమమైనది. ఆ తరుణంలో భారత దేశ సామజిక పరివార్తనోద్యమ పితామహుడు మహాత్మా జ్యోతిబా పూలే విద్యా ఉద్యమం ప్రారంభించి బహుజన కులాలకు సోయి కల్పించడమే కాకుండా స్వయానా తన భార్యకు చదువు నేర్పించి ఆమె చేత బహుజన వాడల్లో బడులను తెరిపించి అణగారిన వారికి చదువు మీద సోయి కల్పించిన మహాపురుషులు అలాంటి మహానుభావుడు 1890 నవంబర్ 28 న మరణించిన సందర్భ ఆయనకు బీఎస్పీ తిరుమలాయపాలెం మండలం కమిటీ తరపున ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఇలాంటి మహాపురుషుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజల్లో చదువు పట్ల, ఓటు హక్కు పట్ల అవగాహన కల్పిస్తూ మహాపురుషుల జయంతులు, వర్ధంతిలు ఘనంగా జరుపుకోవాలని కోరనైనది. ఈ కార్యక్రమంలో పాలేరసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, తిరుమలాయపాలెం మండల బీఎస్పీ నాయకులు కొమ్ము వీరబాబు, రమేష్, పల్లెల రాజేంద్రప్రసాద్, ఏసు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర పెద్దలను కలుస్తాం.. సమస్యలు పరిష్కరించుకుంటాం

**- ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీల మీడియా సమావేశంలో రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్రంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం.. కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తామని.. ప్రజలకు మేలు జరగడమే తమ అంతిమ లక్ష్యమని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో.. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య.. తదితరులతో కలిసి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిశానని.. దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించి కేంద్ర రైల్వే మంత్రిని కూడా కలిసి సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు అని.. ఆ తర్వాత రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, తమ పరిధిలోని ప్రాంతాల అభివృద్ధినే ప్రధాన లక్ష్యమని ప్రకటించారు.

## సమసమాజ సంస్కరణకు మార్గదర్శకుడు మహాత్మా జ్యోతిరావు పూలే



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బ్రర ఉపేంద్ర సాహూ , జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు. వీరిరువురు సంయుక్తంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఒక సామాజిక సంస్కర్త, విద్యావేత్త సమానత్వానికి ప్రతీక, 19వ శతాబ్దంలో భారతదేశాన్ని అలంకరించిన గొప్ప వ్యక్తుల్లో ఒకరు. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని పూణెలో జన్మించిన పూలే, తన జీవితం మొత్తాన్ని కుల వివక్ష, మహిళల అణచివేత, సామాజిక అన్యాయాల్ని అంతం చేయడానికి అంకితం చేశారు. సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది అని అన్నారు. గులాంగిరి వంటి రచనల ద్వారా ఆయన బ్రాహ్మణీయ వర్గాల ఆధిపత్యాన్ని కుల వివక్షపై తీవ్రంగా వ్యతిరేకించారు. పూలే సంఘ సంస్కరణ కేవలం కుల వ్యవస్థకు మాత్రమే పరిమితం కాలేదని, అది లింగ సమానత్వాన్ని కూడా ప్రతిపాదించిందని, మహిళలను విద్య లేకుండా అణగదొక్కిన సమాజంలో, పూలే దంపతులు మహిళా విద్యకు కృషి చేశారన్నారు. 1848లో పూణెలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించడం ద్వారా భారతదేశంలో ఒక నూతన శకానికి నాంది పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, నాయకులు బచ్చలకూరి బాలరాజు, కలపూడి రామస్వామి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఖమర్, సద్దాం వినతిపత్రం

**-వక్ఫ్ బోర్డు బిల్లుపై పార్లమెంటు వేదికగా అభ్యంతరాన్ని వ్యక్తం చేయండి..**
**-వక్ఫ్ బోర్డు భూములను బిజెపి మద్దతుదారులు అంబానీ, అదానీలకు ధారా దత్తం చేసేందుకే తెస్తున్న బిల్లును పార్లమెంట్ వేదికగా తిరస్కరించండి..**
**-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కోరుతూ వినతి పత్రాన్ని అందజేసిన మైనార్టీ నాయకులు..**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ప్రజా వ్యతిరేక బిల్లును బలవంతంగా తేవాలని చూస్తే.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటే విధంగా పోరాటం చేస్తాం : ఎంపీ రవిచంద్ర.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మద్దతు తెలుపుతున్న పారిశ్రామి కవేత్తలకు లబ్ది చేకూర్చేందుకు వక్ఫ్ బోర్డు భూములను అధీనంలోకి తెచ్చుకునే దురుద్దేశంతో ప్రత్యేక బిల్లు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నదని ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ ఖమర్, బీఆర్ఎస్ మైనారిటీ విభాగం నాయకుడు సద్దాం షేక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాన్ని పార్లమెంట్ సమావేశాలలో అడ్డుకోవాలని కోరుతూ రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో గురువారం ఖమర్, సద్దాంలు ఎంపీ రవిచంద్రను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

ప్రజా వ్యతిరేక బిల్లులను ముమ్మాటికి అడ్డుకుంటాం : ఎంపీ రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక బిల్లులపై పోరాటం చేస్తున్నామని, వక్ఫ్ బోర్డు భూములపై తీవ్ర వ్యతిరేకత ఉన్నా కూడా కేంద్ర ప్రభుత్వం బిల్లు తెచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను పార్లమెంటులో అడ్డుకోవలసిందిగా కేసీఆర్ ఇటీవల తాను కలిసినప్పుడు చెప్పడం జరిగిందన్నారు. మైనార్టీలందరూ వ్యతిరేకిస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తామని ఎంపీ రవిచంద్ర తెలిపారు. దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న ముమ్మాటికి ఈ బిల్లును బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టాలని చూస్తున్నదని, ఒకవేళ అదే జరిగితే పార్లమెంట్ వేదికగా తెలంగాణ పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ చాటి చెబుతుందని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.

## మధ్యాహ్న భోజనం బాగాలేదని పి డి ఎస్ యూ కమిటీ ఆధ్వర్యంలో భోజన ప్లేట్స్ తో ధర్నా

**-మెనూ ప్రకారం పెట్టకుండా? సొరకాయ కూర అంటూ నీళ్ల చారుతో అన్నం? మాకు ఇ అన్నం వద్దు అంటూ ధర్నా కి దిగిన విద్యార్థులు**
**-పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్**








**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరం లోని యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ కూర ఉడకని కూరగాయలతో వడ్డించారని పిల్లలు తినేందుకు ఇష్టపడకపోవడంతో పాటు మాకు ఇ అన్నం వద్దు అంటూ ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ బృందంమరియు విద్యార్థులు యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ పిల్లలకు పెట్టాడాన్ని నిరసిస్తూ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భోజనం అన్నం ప్లేట్స్ తో పెద్ద ఎత్తున్న 2గంటల పాటు ధర్నా చేయడం జరిగిందిని స్పందించి న జిల్లా విద్యాశాఖ అధికారి సోమా శేఖర్ శర్మ స్కూల్ దగ్గర కి వచ్చి పిల్లలకు మరల భోజనం పెట్టించి ఖమ్మం జిల్లా లో ఉన్న ఏజాన్సీ ల పై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం తో మధ్యాహ్న భోజనం లో నెలకొన్న సమస్య లను వినతిపత్రం జిల్లా విద్యాశాఖ అధికారికి ఇచ్చి ధర్నా కార్యక్రమం విరవించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ..ప్రభుత్వ బడి పిల్లలకు అందాల్సిన ఆహారం ఇదేనా..? అని తెలంగాణ సీఎంవోను డిమాండ్ చేశారు. అదే జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఏమ్మెల్యే, ఎంపీ, మంత్రుల కాని వారి పిల్లలు, కాని ఇ భోజనం తింటారా? ప్రశ్నించారునేడు ఖమ్మం నగరం లో ప్రభుత్వ పాఠశాలలో ఏజాన్సీ ద్వారా జిల్లా కేంద్రం గా ఉన్న ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు! కాని నాసిరకమైన ఉడికి ఉడకని ఆహారం తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. పరివేక్షణ చేయాల్సిన జిల్లా అధికారులు విద్యార్థులు కడుపు నొప్పి, వామథింగ్స్ తో బాధ పడుతున్న పట్టించు కోవడం లేదన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కారణం లేకుండానే రద్దు చేసిందన్నారు. ఇప్పుడు పిల్లలకు సరైన భోజనం దొరకడం లేదన్న వార్తలను చూస్తుంటే భయంకరంగా ఉందిని . పాఠశాలల్లో పెడుతున్న భోజనంపై వీలైనంత త్వరగా సమీక్షించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ఏజాన్సీ విధానం రద్దు చేసి, ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా పర్యేక్షణ చేసే విదంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తాం అన్నారు.. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, సాయి, అనిల్, అఖిల్, సంతోష్ ప్రమోద్ పాల్గొన్నారు.

## బిజెపి వేయి సభ్యత్వాలను నమోదు చేసిన రుద్ర గాని మాధవ్ గౌడ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో చేపడుతున్న సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ అనుబంధ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్ గౌడ్ 1000 సభ్యత్వాలను నమోదు చేశారు. ఖమ్మం నగరంలోని 49 55 57 డివిజన్ల లో ఈ సభ్యత్వాలను మాధవ్ గౌడ్ పూర్తి చేశారు. దీనితో 10 క్రియాశీలక సభ్యత్వాలను చేర్పించినట్లయింది. ఇంత వేగంగా ఖమ్మం జిల్లాలో వేయి సభ్యత్వాలను నమోదు చేయడం విశేషంగా భావిస్తున్నారు. పలువురు రుద్ర గాని మాధవ గౌడ్ ను అభినందనలు ప్రకటిస్తున్నారు. పూర్తిచేసిన సభ్యత్వాల వివరాలను భారతీయ జనతా పార్టీ ఎలక్షన్ స్టేట్ కోఆర్డినేటర్ తాండ్ర వినోద్ రావు పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ , ప్రాథమిక ఎన్నికల రిటర్నింగ్ జిల్లా అధికారి ఒక్క లంక సుబ్రహ్మణ్యం , పార్టీ అసెంబ్లీ కన్వీనర్ , టూ టౌన్ ప్రాథమిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి అల్లిక అంజయ్య , టూ టౌన్ మండల నాయకులు జ్యోతుల యుగేందర్ లకు రుద్ర గాని మాధవ్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సోమగాన్ని ఎల్లారావు , బోయినపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతాల్లో వంట గ్యాస్ వెతలకు పరిష్కారమేంటి..?

**-తెలంగాణలో గిరిజన కుటుంబాలకు 25 లక్షల సిలిండర్ల పంపిణీ ఏమైంది?**
**-ఇటీవల వంట నూనెల ధరలు పెరగడానికి కారణాలేంటి?**
**-ప్రజలపై భారం తగ్గించేందుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంటుంది..?**
**-లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**-దీనిపై.. లిఖిత పూర్వక సమాధానమిచ్చిన సంబంధిత కేంద్ర మంత్రులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సుదూర ప్రాంతాల్లోని కొండా కోనల్లో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజనులకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించడం, తిరిగి సిలిండర్లలో ఎల్ పీజీ గ్యాస్ నింపించుకునేందుకు పడుతున్న కష్టాలకు పరిష్కార చర్యలు ఏం తీసుకుంట ున్నారని.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో గురువారం ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు ప్రశ్నను సంధిస్తూ.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం ద్వారా గిరిజనులకు ఏ మేరకు లబ్ధి చేకూరిందని అడిగారు. దీనికి కేంద్ర పెట్రోలియం, సహజవాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి లిఖితపూర్వకంగా సమాధాన మిచ్చారు. 2016 లో ఈ పథకం ప్రారంభించబడిందని.. వృద్ధ మహి ళలు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల వారికి వంట గ్యాస్ సౌకర్యం కల్పించడ%శీ% ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి ఉజ్వల యోజన ద్వారా దేశంలో 3.13 కోట్ల కనెక్షన్లు ఇవ్వగా..ఇందులో తెలంగాణలో మొత్తం 11.85 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినట్లు వివరించారు. తెలంగాణలో జిల్లాల వారీగా గణాంకాలను వెల్లడించగా.. ఇందులో ఖమ్మంలో 83,176 కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం లో 71,556మందికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. వీరి సౌకర్యార్థం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ షిప్ ల ద్వారా..ఎల్ పీజీ రీఫీలింగ్ వేగిరం చేశామని, సబ్సిడీని కొనసాగిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా.. సామూహిక అవగాహన శిబిరాలతో చైతన్య పరుస్తున్నామని వివరించారు.వంట నూనె ధరల పెంపుతో సామాన్యులపై భారం..ఇటీవల దేశంలో వంట నూనెల ధరలు పెరగడానికి కారణమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. వంట నూనెల ధరల పెంపుతో సామాన్యులు, చిరు వ్యాపారులపై భారం పడుతోందని పేర్కొన్నారు. దీనికి గాను.. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వంట నూనెల దేశీయ ఉత్పత్తి 57శాతం తగ్గిందని, దిగుమతుల కారణంగా ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ, దేశీయ ధరలను కేంద్ర ప్రభుత్వం నిషితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు వివిధ ఎడిబుల్ ఆయిల్ ల పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని రైతులకు అనుకూలంగా మార్చినట్లు తెలిపారు. వినియోగదారులు, రైతులు, వంటనూనె పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. ధరలు అందుబాటులోకి తెచ్చేందుకు విధానపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# పాలేరు నియోజకవర్గం గుండా ప్రతిపాదించిన రెండు రైల్వే లైన్లను మార్చండి

**-డోర్నకల్ నుంచి మిర్యాలగూడ (జాన్ పహాడ్), గద్వాల్ బీజీ రైల్వే లైన్ అలైన్‌మెంట్ పునఃపరిశీలించండి**
**-ప్రత్యామ్నాయంగా డోర్నకల్ - వెన్నారం, మన్నెగూడెం..మరిపెడ, మోతె మీదుగా తుది అలైన్‌మెంట్ మంజూరు చేయండి**
**-ఢిల్లీలో రైల్వే బోర్డు చైర్మన్ ను కోరిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**
**-రైల్వే లైన్ మార్పు అనివార్యమంటూ.. సుదీర్ఘ వివరణ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

పాలేరు నియోజకవర్గ అన్ని మండలాల్లోని సారవంతమైన భూముల్లోంచి, స్తంభాద్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (సుడా) అతి ఖరీదైన స్థలాల్లోంచి వెళ్లేలా ప్రతిపాదించిన డోర్నకల్ - మిర్యాలగూడ, గద్వాల రైల్వే లైన్ తో ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోతారని.. లైన్ ను కచ్చితంగా మార్చాల్సిందేనని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను కోరారు. ఢిల్లీలో గురువారం రైల్వే ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి.. ఈ మేరకు విన్నవించారు. డోర్నకల్ నుంచి వయా పాపడ్ పల్లి - జాన్ పహాడ్ ( మిర్యాలగూడ), అలాగే డోర్నకల్- గద్వాల రైల్వే లైన్లు పూర్తిగా పాలేరు నియోజకవర్గం మీదుగా వెళ్లనుండడంతో.. ఈ ప్రాంత వాసులకు తీరని నష్టం చేకూరుతుందని అన్నారు. రైతులు సారవంతమైన భూముల్ని కోల్పోతారని తెలిపారు.ప్రత్యామ్నాయ రైల్వే లైనే ఉత్తమం ఖమ్మంలో అదనంగా.. మూడో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి దశకు వచ్చిందని.. ఇక్కడికి ఆరు జాతీయ రహదారులతో అనుసంధానం ఉందని.. ఈ ప్రాంతంలో కొత్తగా రైల్వే లైన్ తో ప్రజలను తీవ్రంగా నష్టపరచడం కంటే.. ప్రత్యామ్నాయ మార్గం చూడటమే ఉత్తమమని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు. కొత్త లైన్ పూర్తిగా పాలేరు నియోజకవర్గంలోంచే వెళుతుండడంతో.. ఇక్కడ భూముల సేకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఉందని, భారీ వ్యయంతో కూడిందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా సూచిస్తున్న.. డోర్నకల్- వయా వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతేలమీదుగా కొత్త లైన్ నిర్మించాలని సూచించారు. మరిపెడ.. మోతే మీదుగా అయితే దూరం, వ్యయభారం తగ్గుతాయి.. డోర్నకల్- మిర్యాల గూడ(జాన్ పహాడ్) నూతన రైల్వే లైన్ ను పాలేరు నియోజకవర్గం మీదుగా కాకుండా.. ప్రత్యామ్నాయ వెన్నారం..మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా నిర్మిస్తే.. మొత్తం 124 కిలోమీటర్ల నుంచి 19 కి. మీ.



దూరం తగ్గుతుందని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ కు వివరించారు. అలాగే.. భూ సేకరణ వ్యయం బాగా తగ్గి.. ఇటు లైన్ నిర్మాణ ఖర్చుకు సంబంధించి ప్రభుత్వానికి, రైల్వేకు రూ. కోట్లాది రూపాయలు ఆదా అవుతాయని తెలిపారు. పాలేరుకు బదులు.. ప్రత్యామ్నాయ రైల్వే మార్గం చూస్తాం..: హామీ ఇచ్చిన రైల్వే బోర్డు చైర్మన్ ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి.. ఇచ్చిన వినతి, పాలేరు నియోజకవర్గంలో వందలాదిమంది ఇబ్బంది పడుతున్నారన్న వివరణతో రైల్వే బోర్డు చైర్మన్, సీఈఓ సతీష్ కుమార్ స్పందించారు. తీవ్రంగా నష్టపరచనున్న కొత్త రైల్వే లైన్ పై పాలేరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని.. ఎంపీ సుదీర్ఘంగా, సవివరంగా తెలియజేయడంతో రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఇంతకుముందు అనుకున్న లైన్ పై.. పున: పరిశీలన చేస్తామని అన్నారు. కచ్చితంగా.. ఈ లైన్ కు బదులు.. ప్రత్యామ్నాయంగా ఎంపీ గారు సూచిస్తున్న.. డోర్నకల్ - వెన్నారం, మన్నెగూడెం, మరిపెడ, మోతే మీదుగా కొత్త రైల్వే లైన్ ను నిర్మిస్తామని ఎంపీ రఘురాం రెడ్డి గారికి అభయమిచ్చారు.

# హలో మాల చలో హైదరాబాద్ కల్లూరు మండల మాలల సంఘం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 28 :**



డిసెంబర్ ఒకటో తారీఖున హైదరాబాద్ పేరెండ్స్ గ్రౌండ్లో జరిగే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా కల్లూరు మండల వ్యాప్తంగా భారీ జన సందోహ హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరిగే హలో మాల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తరలిరావాలని కల్లూరు మండలం మాల కమిటీ పిలుపునిచ్చింది. కల్లూరు అంబేద్కర్ నగర్లో జరిగిన సమావేశంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసి దళిత ఐక్యతను చాటిచెప్పిన మహానుభావుడు పివి రావు గారు నింగికెగిశారని అయినా ఆయన ఆశయాలను మన ముందుకు సాగిస్తూ పైనిద్దామని, కొందరు తమ స్వార్థం కోసం కులాల మధ్యన సిచ్చుబెట్టి పరిపాలించి స్విచ్ బెట్టినోడికి మాలలు తెలంగాణ రాష్ట్రం నుండి ఈ రకంగా తరిమికొట్టారు తెలంగాణ రాష్ట్రంలోని అటువంటి వ్యక్తికి పునాదులు లేకుండా మాలలు గట్టిగా పూనుకున్నారు అన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని మాలల సత్య ఐక్యతకు నిలయమని దళిత బిడ్డలను విడదీసి వారిని మాట్లాడుకునే దిశగా ఏ ఒక్కరు ప్రయత్నించిన ఉపేక్షించేది లేదని ఎంతటి ఉద్యమానికైనా పోరాటం చేయక తప్పదని పోరాట ఫలితమే వర్గీకరణ నివారణ అని మాలల సత్తా ఏంటో తెలంగాణ రాష్ట్రంలోనే కొందరికి అర్థమయ్యే భాషలో తెలుస్తుందని , వర్గీకరణ పేరుతో దళిత బిడ్డలను మోసం చేస్తూ కోట్లకు పడగలెత్తి దళిత జాతి మనోభావాలను అగ్రకులాలకు తాకట్టు పెట్టిన వాడికి రానున్న కాలంలో పుట్టగతులు ఉండవని, దళితులను విడదీసి వర్గీకరణ పేరుతో రాజ్యాలను వేలాలని చూస్తే మాలలు తమ సత్తాని చాటుతారని వెలుగెత్తి చెప్పే ఈ సంఘటనలను హైదరాబాద్ పేరెండ్ గ్రౌండ్లోని మాలల సత్త తెలుస్తుందని వెలుగెత్తి చాటి గొంతు లేపాలని దళిత జాతి ఐక్యతకు ఎన్ని పోరాటాలు చేసిన సరే వర్గీకరణ వద్దు ఐకితే ముద్దని చాటి చెప్పే మాలలు సత్తా ఏంటో నిరూపిస్తామని అన్నారు, మాలల ఐక్యత ఏంటో ఉమ్మడి భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో ఉన్న మాల సోదరులందరూ ఏకమై భారీ సంఖ్యగా తరలిరావాలని కల్లూరు అంబేద్కర్ నగర్ వాసుల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీరవెల్లి శ్రీనివాసరావు, దామాల ప్రసాదు, జొన్నలగడ్డ కృష్ణయ్య, ముత్తమాల సురేష్, పెరుమాళ్ళ ముత్తయ్య, బైర్ల కాంతారావు, మేకల కృష్ణ, ధర్నాసి బాలరాజు,ఉబ్బన ప్రభాకర్ రావు, ఉబ్బన చంటి, బైర్ల శ్రీరాములు, ఉబ్బన వేణు బాబు, మేకల రవి,వేముసాగర్, కోట వెంకటేశ్వరరావు, మేక మరియన్న, మేక భద్రాచలం, యనమాల రవీంద్ర,కనపర్తి చిన్న తల్లి, మేము దినాకర్, తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం నగరంలోని బస్టాండ్ , రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభాగ్యులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గురువారం రాత్రి నిర్వహించారు. పేద ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ఈ ట్రస్ట్ ను కుమ్మర కులస్తులంతా ఏకమై ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి పిలుపు మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తెగుళ్ళ వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శాలివాహన ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నాంపల్లి పాపారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు ఖమ్మంపాటి రమేష్ , ప్రచార కార్యదర్శి చాతరాజ్ పల్లి చంద్రశేఖర్ , డాక్టర్ దరిపల్లి భాస్కరరావు, మొగిలిచర్ల వెంకట్, కొలిచాల చిరంజీవి, యూత్ సభ్యులు రాచర్ల రాజు, సమన్వయకర్త కొత్తపల్లి సర్వయ్య , యూత్ సభ్యులు ఖమ్మంపాటి శ్రీనివాస్ , రైల్వే ఎస్సై పి. భాస్కర్ , ఏ. సత్యనారాయణ రెడ్డి , ఎస్ కే. రఫీయుద్దీన్ , భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమపాఠశాలలో ఘనంగా జ్యోతిరావ్ పూల్ జయంతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్28)కారేపల్లి మండలం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో గురువారం మహాత్మ జ్యోతిరావ్ పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు జ్యోతీరావ్ పూలే వేషాదారణతో అలరించారు. పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్బంగా హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు మాట్లాడుతూ సంఘసంస్కరణకు పూలే ఎంతో కృషి చేశారన్నారు. అంటరానితనం, వితంతువులకు వివాహం, వెట్టిచారికి, మహిళ వివక్షతపై పోరాడారన్నారు. అనంతరం ఐటీడీఏ ద్వారా అందించిన ఉద్దీపకము పుస్తకాలను విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ బి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు



డి.బిక్కు, బి.వెంకటేష్, ఎం.రాంబాబు, డీ.తార, సీహెచ్.వెంకటేశ్వర్లు, జీ.వెంకన్న, ఎం.శివ, ఏఎన్ఎం శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి శిక్షణా సద్వినియోగం చేసుకోవాలి

**-వృత్తి శిక్షణా కేంద్రాలను సందర్శించిన డీఐఈవో రవిబాబు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్28 )కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్య విద్యార్థులకు వివిధ అంశాలలో వృత్తి శిక్షణా కార్యక్రవాలను నిర్వహిస్తున్నారు. ఆ శిక్షణా కేంద్రాలను జిల్లా ఇంటర్మిడియట్ విద్యాధికారి రవిబాబు గురువారం సందర్శించారు. ఎంఈ, ఏ అండ్ టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ బ్రాంచ్ విద్యార్థులకు కారేపల్లి సహకార సంఘం, ప్రభుత్వం ఆసుపత్రి, వైడిరగ్ షాపులలో శిక్షణా ఇస్తున్నారు. ఆ వృత్తి శిక్షణా కేంద్రాలను సందర్శించిన డీఐఈవో విద్యార్థులు, శిక్షకులతో మాట్లాడారు. శిక్షణా సమయంలో నేర్చుకుంటున్న పనిపై సమగ్రంగా వివరాలు సేకరించుకోవాలన్నారు. వృత్తి శిక్షణా భవిష్యత్తుకు పునాది వంటిదని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేర్చుకున్న ప్రతి అంశాన్ని రికార్డురూపంలో భద్రపర్చుకోవాలని సూచించారు. విద్యాతో పాటు క్రమశిక్షణ, అనకువ, ఎదుటివారికి గౌరవించే తత్వంతో



ముందుకు పోగల్గుతారన్నారు. మన నడవడికను బట్టి మన కేరియర్ ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థుల పట్ల తీసుకుంటున్న శ్రద్దపై వృత్తి విద్యా ఆధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమారి, అధ్యాపకులు వనిత, యాకూబ్ పాష, శిక్షకులు ముండ్ల సురేష్, కేతిమళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై సీఎంకు వినతి పత్రం



**వైరా టౌన్( సూర్య న్యూస్ ):-**

తెలంగాణ రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో వివిధ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గురువారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రామదాసు నాయక ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్,వ్యవస్థాపకులు వెంకటేష్ చౌహన్ లు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి దీర్ఘకాలంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడుతానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్, చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్,ఉపాధ్యక్షులు రవి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# సాదు ఇజ్జ గిరికి ఘనంగా నివాళులు అర్పించి కళాకారునికి ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ నాగబత్తిని రవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గురువారం నాడు సాదు ఇజ్జ గిరి, అనారోగ్యంతో మృతి చెందినందుకు చింతిస్తూ సంతాపం తెలియజేసి దహన ఖర్చులకు గాను మట్టి ఖర్చులు కోసం 5000/? లు సహాయాన్ని డాక్టర్ నాగబత్తిని రవి అందజేశారు. ఈ సహాయాన్ని స్థానిక కళాకారుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలియజేసినారు అదేవిధంగా గతంలో కూడా సాధు ఇజ్జ గిరి కి పక్షవాతం వస్తే వైద్య ఖర్చుల కోసం సహాయం (10,000)పది వేలు ఆర్థిక సహాయాన్ని కళాకారుల ద్వారా అందజేశారు. ఈ విధంగా కళాకారులు ఆదుకుంటున్న ఖమ్మం జిల్లాలో ఈ పేద కళాకారుడు చనిపోయిన ఇలా ఆర్థిక సహాయం చేయటం మాకు పూర్వజన సుకృతం అని ఈ సందర్భంగా కళాకారులు అన్నారు కళాబంధు డాక్టర్ నాగబత్తిని రవి కి కళాకారుల తరఫున ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఆయన జీవితాంతం



ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో . మిమిక్రీ సుధాకర్ భోగాగిరి ,పాగి ఎంకన్న, పమ్మి రవి కళాశాల. ఏదులాపురం సతీష్ , మిమిక్రీ సుధాకర్ తదితర కళాకారులు

# స్వామియే శరణం అయ్యప్ప

**– శ్రీ అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన పీఠాన్ని సందర్శించిన ఖమ్మం పట్టణ ఏసీపీ రమణమూర్తి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం పట్టణం లోని అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అయ్యప్పల అన్నదాన పీఠాన్నిగా? ఏసీపీ రమణవ మూర్తి గారు సతీసమేతంగా



సందర్శించి ఈరోజు అన్నదాన పీఠంలో జరిగిన అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా స్వాములకు అన్నవితరణ చేసారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా అయ్యప్పల అన్నదాన పీఠం ద్వారా దీక్ష సమయంలో ప్రతి రోజూ 1000 నుండి 1500 మంది స్వాములకు అన్నదానం నిర్వహిస్తున్న పీఠం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన పీఠం చైర్మన్ శ్రీ శ్రీ శ్రీ తాంద్ర రాంప్రసాద్ గురుస్వామి, స్ఫూర్తిదాత పగడాల కిషోర్,గుత్తా శేఖర్, శీలం గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగినది.

# బిఆర్ఎస్ నాయకులు డోన్వాన్ రవి తల్లి భద్రమ్మ కి మాజీ మంత్రి పువ్వాడ నివాళి..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం జహీర్పుర 32 డివిజన్ కార్పొరేటర్ డోన్వాన్ సరస్వతి అత్తగారైన భద్రమ్మ ఇటీవల మరణించగా వారి దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ



అజయ్ కుమార్ హాజరై నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ ఆర్జేసీ కృష్ణ , నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్లు వలరాజు,నాగండ్ల కోటేశ్వరరావు,పసుమర్తి రాంమోహన్,దనాల శ్రీకాంత్, రుద్రగాని ఉపేందర్,కన్నం ప్రసన్న కృష్ణ,ముక్కాల రాజేష్,రాంబాబు, మస్తాన్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నరకం ధాన్యానికి బోనస్ ఇవ్వడం వల్ల రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతుంది- బండారు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎరుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర సింహారావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వస్తే రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు సన్న రకం ధాన్యానికి రూ 500 బోనస్ గా ఇస్తామని చెప్పారని అన్నారు .ఇచ్చిన మాటకు కట్టుబడి రైతుల ఖాతాల్లో 500 రూపాయల బోనస్ ను ఇప్పటికే పలు జిల్లాలో రైతుల అకౌంట్లో జమ చేస్తున్నారని అన్నారు . రైతులకు ఒక్కో ఎకరానికి పది నుంచి రూ 15 వేలు అదనంగా బోనస్ రావడం వల్ల రైతుల మొహాల్లో ఆనందం వ్యక్తం అవుతుందని ,మండలంలో సుమారు పదివేల ఎకరాల మాగాణి సాగు చేయగా అందులో ఎక్కువగా...సన్నరకం దాన్యం సాగు చేశారని అన్నారు . దీంతో ఎక్కువ మంది రైతులకు బోనస్ తీసుకోవడం వల్ల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతుందని అన్నారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ...బండారు నరసింహారావు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లందు ఏరియాలో ఘనంగా ఫ్యామిలీ డే వేడుకలు

## ముఖ్య అతిథులుగా జిఎం ఆనంద్, నిమ్మి





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జేకే స్కూల్ మైదానాన్ని బ్లాక్ డైమోండ్ స్టేడియం గా నామకరణం చేసి బుధవారం సాయంత్రం వాకింగ్ ట్రాక్ ను ప్రారంభించుకోవడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆయన సతీమణి, సేవా అధ్యక్షురాలు నిమ్మిబి ఆనంద్ పేర్కొన్నారు. జెకె కాలనీలోని సిఈఆర్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఫ్యామిలీ డే వేడుకలకు ముఖ్య అతిథిగాలు వారు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలు ఉద్యోగులు యాజమాన్యం మధ్య సత్సంబంధాలు మెరుగుపడతాయని, తద్వారా ఎటువంటి భిన్న అభిప్రాయాలు లేకుండా అందరూ ఒక తాటిపైకి వచ్చి సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని మించి ఉత్పత్తి చేయగలుగుతారని తెలిపారు. తదుపరి సేవా సభ్యులు, శిక్షకులు, పిల్లల వేసిన డాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ ఫ్యామిలీ డే సందర్భంగా నిర్వహించిన ఆటల పోటిలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏరియా జియం జాన్ ఆనంద్, నిమ్మి ఆనంద్‌లను సి ఈ ఆర్ క్లబ్ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలొ డి.జి.ఎం. (పర్సనల్) జీ వి మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, గుర్తింపు సంఘం ఉప అధ్యక్షులు రాజారం, ప్రాతినిధ్య సంఘం ఉప అధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, సి.ఈ.ఆర్ క్లబ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, ఫరీద్, కిషోర్, సి.ఈ.ఆర్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పూణెం రమేష్ ను బేషరతుగా కోర్టులో హాజరు పరచాలి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ) జిల్లా నాయకులు, అజ్ఞాత దళ నేత పూణెం రమేష్, అలియాస్ పిఆర్ ను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారని అతనికి ఎలాంటి హాని తలపెట్టకుండా తక్షణమే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) గుండాల సబ్ డివిజన్ నాయకులు కోరం సీతారాములు, నరేష్,పరిశిక రవి, యాసారపు వెంకన్న గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేజీబీవీ,పాపకొల్లు హై స్కూల్ లను తనిఖీ చేసిన ఎంఈఓ

## మధ్యాహ్న భోజన రికార్డులు పరిశీలన

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం ఇవ్వాలని సూచన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల విద్యాశాఖ అధికారి బానోతు జుంకీలాల్ జూలూరుపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పాపకొల్లు, జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వంట చేసే ప్రాంత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతొ కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, నాసిరకమైన భోజనం వడ్డించినా ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించే భోజన సదుపాయాలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని, పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనాల్లో ఉపాధ్యాయులు పర్యవేక్షణ తప్పకుండా ఉండాలన్నారు. విద్యార్థులతొ కలసి అధ్యాపకులు మధ్యాహ్న భోజనం చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలొ జిల్లా సివిల్ సప్లై ఆర్ఐ నెక్కిలి వెంకటేశ్వరరావు, జూలూరుపాడు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మీ నరసయ్య, కేజీబీవీ ఎస్ ఓ పద్మజ, తదితర ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బాల్ వివాహ్ ముక్తి భారత్‌కు ఎయిడ్ సంస్థ మద్దతు

## డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్య వివాహ రహిత భారతదేశాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించిన నేపథ్యంలో పాలివివాహాలకు వ్యతిరేకంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ సంస్థ ర్యాలీలు ప్రతిజ్ఞ కార్యక్రమాలు అవగాహన సదస్సులు జిల్లా యంత్రాంగం తో పాటు నిర్వహిస్తోంది బాల్య వివాహాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహముత్ భారత్ ప్రచారాన్ని నిన్న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో ప్రారంభించిన విషయం విధితమే. అదే సమయంలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ కూడా జిల్లా స్థాయి అధికారులతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా 400కు పైగా జిల్లాల్లో పనిచేస్తున్న 250 కి పైగా చైల్డ్ ప్రొటెక్షన్ ఎన్జీవోల పార్ట్నర్లు జాతీయ నెట్వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో ఎయిడ్ సంస్థ భాగస్వామిగా ఉంది. బాల్యవివాహాలను నిర్మూలించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి నవంబర్ 27న బాల్ వివాహముక్తుభారత్ ప్రచారాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశంలోని అన్ని గ్రామ పంచాయతీలు పాఠశాలల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారని ఈ ప్రచారం ఒక్కరోజే 25 కోట్ల మంది చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా బాలివివాహాల గురించి సులభంగా తెలియజేయడానికి ఒక జాతీయ పోర్టల్ ను కూడా ఆవిష్కరించడం జరిగింది ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 గ్రామాలలో బుధవారం రాత్రి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా మహిళలు స్థానిక అధికారులు యూత్ అంతా కలిసి క్యాండిల్ ర్యాలీ చేపట్టి ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచారని ఇది జిల్లా వ్యాప్తంగా జరగాలని అప్పుడే బాల్యవివాహరహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను మనం చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు బాల్య వివాహరహిత భారతదేశం అనే ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చినందున ప్రతి ఒక్కరూ కూడా ఇందులో భాగస్వాములు అయి మద్దతు తెలపాలని ఎవరైనా బాలివివాహం చేస్తున్నట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు లేదా డయల్ 100 కు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు బాల్య వివాహం చేయడం అనేది శిక్షారమైన నేరం కాబట్టి ఇకపై ఏ ఆడపిల్ల కూడా మూగబోదని ప్రతి బిడ్డకు సరైన బాల్యాన్ని అందించేందుకు తమ శక్తి మేరకు కృషి చేస్తామని భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని తెలిపారు.

# ప్రజలు ప్రభుత్వానికి మధ్య వారదులు మీడియా – జీఎం ఆనంద్



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజలు ప్రభుత్వానికి వారదులు మీడియా అని సింగరేణి ఇల్లందు ఏరియా జిఎం జాన్ ఆనంద్ అన్నారు. గురువారం టేకులపల్లి లోనే హైటెక్ కాలనీలోని సిఈఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని మీడియా ప్రపంచానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ఇతర రంగాల్లో జరిగే మంచి చెడులను మీడియా వెలికి తీసి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తాను 41 ఏళ్ల క్రితం సింగరేణి ఉద్యోగ ప్రస్థానాన్ని ఇల్లందులోనే ప్రారంభించడం జరిగిందని, పదవి విరమణ సైతం ఇల్లందులోనే చేయడం సంతోషకరమన్నారు. 17 నెలల క్రితం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించానని, సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. తాను జిఎం గా ఇల్లందుకు ఉపయోగపడే కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా ఇల్లందు లోని జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, 24 ఏరియా రన్స్ అండ్ గోల్డ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ తో పాటు, జెకె గ్రౌండ్లో లైటింగ్, సీసీ కెమెరాలు, అదేవిధంగా 24 ఏరియా కమ్యూనిటీ హాల్, వైసిఓఏ క్లబ్, టేకులపల్లి సిఆర్ క్లబ్ లను ఆధునికరించడం జరిగిందని తెలిపారు. ఇల్లందు ఏరియా పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు కరెంట్ ఆఫీస్ డివైడర్ మధ్యలో సింగరేణి ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా అగ్రభాగాన నిలవడం సంతోషకరమన్నారు. జెకె కాలనీ కార్మిక వాడల్లో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు 1.5 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈనెల 30న పదవి విరమణ చేనున్న ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను టేకులపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవింద రావు, మేనేజర్ సౌరబ్ సుమన్,గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రాజారామ్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, ప్రింట్ అండ్ మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

## ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** సిపిఐ( ఎంఎల్) న్యూడెమోక్రసీ ఇల్లందు మండల దళ కమాండర్ పూనెం రమేష్ బాబు ఆలియస్ రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇల్లందు మండల దళ కమాండర్ పూనం రమేష్‌బాబు అలియాస్ రమేష్ ఎల్లాపురం గ్రామంలో ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్న రమేష్‌ను ఇల్లందు పోలీసులు అరెస్ట్ చేశారని ఆయనకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా కోర్టులో హాజరు పరచాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,ఇల్లందు మాజీ జెడ్పిటిసి చంద్ర అరుణ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) రాష్ట్ర నాయకులు నాయిని రాజులు డిమాండ్ చేశారు. ఇల్లందు పోలీసులు అరెస్టు చేసిన పూనెం రమేష్ అరెస్టును బహిర్గత పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ అరెస్టును సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్( ప్రజా పందా) జిల్లా నాయకులు ఈ సం శంకర్, మాచర్ల సత్యం, ఆర్ఎస్పి బోస్, బుర్ర వెంకన్న, వై సావిత్రి , పూనెం కుమార్, పి డి ఎస్ యు నాయకులు కాంపాటి పృథ్వి, పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్ తదితరులు ఖండించారు. అరెస్టు చేసిన పూనెం రమేష్ ను కోర్ట్ లో హాజరు పరచాలని డిమాండ్ చేశారు.



# చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు ఎంపికయ్యారు. మండలంలో గురువారం చెకుముకి పోటీలు నిర్వహించారు. పోటీల్లో గీత, శ్రీహరి, హర్షిత ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికై న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్, మోహన్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

# భద్రాద్రిలో సమీకృత మార్కెట్ ఏర్పాటుకు రంగం సిద్ధం

### మంత్రి తుమ్మలకు ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు వినతి పత్రం అందజేత...

### సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల...



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాచలంలో సమీకృత మార్కెట్ సముదాయం ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఎంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకటరావు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం ఎంఎల్ఏ మంత్రి నీ కలిసి వినతి వినతి సమర్పించిన నేపాధ్యంలో ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ కు భద్రాచల పట్టణ%శీ% తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, భద్రాచలం పెద్ద వ్యవసాయ వ్యవసాయం మార్కెట్ అవసరం ఉందని వ్యవసాయ ఉత్పత్తికి తోడ్పడటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఏది ఏమైనప్పటికీ, సక్రమమైన సమీకృత మార్కెట్ లేకపోవటం వలన రైతులకు సరిపోని నిల్వ సౌకర్యాలు, అసమర్థమైన మార్కెటింగ్ విధానాలు పరిమిత రవాణా ఎంపికలు వంటి ముఖ్యమైన సవాళ్లను సృష్టించింది. ఈ సమస్యల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నార కానీ ఆయన తెలిపారు. నిల్వ చేయడానికి సరైన మౌలిక సదుపాయాలు, సమర్థవంతమైన ధరల యంత్రాంగాలతో కూడిన సమీకృత మార్కెట్‌ను ఏర్పాటు చేయడం రైతులకు అపారమైన ప్రయోజనాలను అందిస్తుంది. ఇది మధ్యవర్తులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది, సరసమైన ధరను నిర్ధారిస్తుంది ప్రాంతం ఆర్థిక వృద్ధిని గణనీయంగా పెంచుతుందని, కనుక కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో సమీకృత మార్కెట్ ఏర్పాటుకు చొరవ చూపి, అవసరమైన నిధులను మంజూరు చేయడంలో కీలక పాత్ర పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ళ పల్లి రమేష్ గౌడ్, బుడగం శ్రీను, తోటకూర రవిశంకర్ పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలి

### ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ అక్బర్‌ఆలీ డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను చెల్లించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా ఒప్పందంలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, తక్షణమే ఈఎస్ఐ అమలకు కృషి చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్–ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ ఎస్కే.అక్బర్ ఆలీ డిమాండ్ చేశారు. గురువారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో రైటర్ బస్తి కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో అంగీకరించిన దాని ప్రకారం తక్షణమే జీవో నెంబర్ 22ను అమలుచేసి వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధంగా జేఏసీతో అయిన ఒప్పంధం ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా ఏడవ తేదీలోగా వేతనాలు చెల్లించాలని నిర్ణయించినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పది నుంచి 20 తారీకు వరకు వేతనాలు చెల్లించడం లేదని, దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు సింగరేణిలో గుర్తింపు సంఘంతో జరుగుతున్న స్ట్రక్షరల్ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని పెంచుతామని ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాల పెంపుద లకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో జరిగే కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాలలో ఏఐటియుసి అగ్రభాగాన ఉంటుందని అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు క్రిస్టఫర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అమలు చేయాలి

### సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కార్మికుల కేటాయించాలి

### పిఎస్ సిడబ్ల్యూటియుసిఐ రీజియన్ అధ్యక్షులు పెద్దబోయిన సతీష్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** ప్రగతిశీలా సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో దశల వారి ఆందోళనలో భాగంగా కొత్తగూడెం కార్పొరేట్‌లో బాబుక్యాంపు రైటర్‌బస్తి తదితర డిపార్ట్మెంట్లో కరపత్రలతో ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ ప్రచారంలో టియుసిఐ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పిఎస్‌సిడబ్ల్యూ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు పెద్దబోయిన సతీష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సుమారుగా గత 20 సంవత్సరాలు పైగా 30 వేల మంది వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నారని వీరికి కనీస వేతనాలు అందడం లేదని అన్నారు. ధరలు పెరుగుతున్నతరుణంలో వీరి వేతనాలు మాత్రం పెరగటం లేదని కార్మికులవేతనాలు పెంచుటకు గత ప్రభుత్వాలు మొండిగా వ్యవహరించాలని అన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం కూడా చొరవ చూపటం లేదని వీరు పట్ల వివక్షత చూపుతున్నారని అన్నారు. ఎంతో కొట్లా డి తెచ్చుకున్న తెలంగాణలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో ఎదురుచూసిన కార్మికుల పట్ల గత టిఆర్ఎస్ ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరించి అసెంబ్లీలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసలు సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులే లేరని సభలో అబద్ధాలు మాట్లాడారని వారికి గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోల్బెల్టు ప్రాంతంలో ఉన్న వారి ఎమ్మెల్యేలను ఓడించి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించుటకు వీరి శ్రమ వీరు ఓటు దాగి ఉందన్నారు. కావున ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారికి ఒకటో కేటగిరి వేతనం లేదా జీవో నెంబర్ 22 గజట్ చేసి వేతనాలు పెంచే విధంగా చొరవ చూపాలని సింగరేణి యాజమాన్యానికి సర్క్యులర్ జారీ చేయాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఇంకా సింగరేణిలో తోటమాలి. సులబ్. రైల్వే. సోలార్ తదితర రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస హక్కులు సిఎంపీఎఫ్. హాస్పిటల్ సౌకర్యం. సౌకర్యాలు ఏమీ అమలు చేయడం లేదని వారికి తక్షణమే అమలు చేసే విధంగా సింగరేణి యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న పర్మనెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం సవతి తల్లి ప్రేమ చూపించకుండా వారి హక్కులు అమలు చేయుటకు కృషి చేయాలని కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని కార్మికుల పట్ల చిన్నచూపు తగ్గదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పీఎస్ డబ్ల్యూటియుసిఐ రాష్ట్ర కమిటీ తీసుకున్న దశలవారి ఆందోళనలో భాగంగా ఈరోజు కరపత్రాలతో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని దశలవారి ఆందోళనలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఏ జిల్లా సహాయ కార్యదర్శి వై.గోపాలరావు, జిల్లా నాయకులు రాజశేఖర్, పార్టీ నాయకులు బి.ధర్మ, కార్మికులు నిర్మల, రాధా, మరియా, వెంకటలక్ష్మి, శ్రీను, సమ్మయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### రెడ్డి వన మహోత్సవంలో వై.శ్రీనివాస్‌రెడ్డి అభినందించిన మంత్రి పొంగులేటి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెంలో జరిగిన రెడ్డి సంక్షేమ సంఘం కార్తీక మాస వన మహోత్సవ కార్యక్రమంలో సెంట్రల్ రైల్వే బోర్డుమెంబర్‌గా నామినేటెడ్ అయిన మున్సిపల్ కౌన్సిలర్ వై.శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ సందర్బంగా రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డిని శాలువలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు అభినందనలు తెలియచేశారు.

# సింగరేణిలో కారుణ్య ఉద్యోగులను నష్ట పరిచే సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలి

### ఐఎన్టియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా గౌస్ మొయినుద్దీన్




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** పదవ తరగతి ఫెయిల్ అయి సింగరేణి కంపెనీ నిర్వహించిన కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందిన కార్మికులను వేధించే సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలని ఐ ఎన్ టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కాజా గౌస్ హాజమైనుద్దీన్ డిమాండ్ చేశారు. దీనివల్ల ముఖ్యంగా దీర్ఘ కాలంగా కాలయాపన జరపడంతో డిపెండెంట్ ఉద్యోగ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ 30 ఏళ్లు పని చేసిన కార్మికునికి న్యాయం చేయాలంటే ముందుగా ఉద్యోగం ఇచ్చి ఆ తర్వాత విచారించాలని ఆయన కోరారు. సింగరేణి విజిలెన్స్ విచారణ పేరిట సంవత్సరాలు గడుతుండటం అనేక కార్మిక కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని గౌస్ పేర్కొన్నారు. గతంలో డిపెండెంట్ తండ్రి ఈ పి ఆర్ రికార్డును చూసి ఉద్యోగాలు ఇచ్చే వారిని, అయితే ఈ విషయాన్ని సింగరేణి సి అండ్ ఎండి కి లేఖ ద్వారా తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు.

# ఘనంగా నందీశ్వరుడికి అభిషేకం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ బెల సింగ్ ఆధ్వర్యంలో నందీశ్వరునికి పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరు సత్యనారాయణ శర్మ, సాయి శర్మలు ప్రాదోషకాలంలో మల్లికార్జున స్వామి గర్భాలాయానికి ఎదురుగా ప్రతిష్టమైన నందీశ్వరునికి పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో అభిషేకించారు. అనంతరం నందీశ్వరునికి వస్త్రధారణ చేసి పలు రకాల పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నందీశ్వరుని అభిషేకించేందుకు భక్తులు పోటెత్తారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పిఎల్జిఎ వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** డిసెంబర్ 2 వ తేదీని నుండి 8వ వరకూ పిఎల్జిఎ వార్షికోత్సవాలను గ్రామగ్రామాన విప్లవోత్సాహంతో జరుపుకోవాలని పిలుపునిస్తూ మావోయిస్టు పార్టీ గురువారం సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల చేసింది. చర్ల, శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ పేరిట విడుదలైన లేఖలో విప్లవోద్యమానికి వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన కగార్ యుద్ధాన్ని తిప్పి కొట్టడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. కగార్ పేరుతో విప్లవోద్యమ ప్రాంతాల్లో 8 లక్షల మంది సాయుధ బలగాలను మోహరించి అనునిత్యం బాంబింగ్ చేస్తూ భయానక వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. భద్రతాబలగాల దాడుల్లో ఇప్పటివరకు 64 మంది గ్రామీణ ప్రజలతో పాటు ఆరు నెలల పసికందు కూడా మృతి చెందిందని తెలిపారు. ఆదివాసీలను పోలీస్ ఉద్యోగాలలో చేర్చి సాటి ఆదివాసీలను నిర్మూలించడానికి ఉపయోగిస్తున్నారని అన్నారు. బలగాలు గ్రామాలను చుట్టుముట్టి అమాయక ఆదివాసి ప్రజలను చంపుతూ సంబరాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై కూడా పలు ఆరోపణలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఎటువంటి మేలు జరగలేదని, పోరాటాలతో పురుడు పోసుకున్న తెలంగాణ నేలపై హక్కులను అడిగే స్వేచ్ఛ లేకపోయింది అన్నారు. ప్రతీ గ్రామంలో పిఎల్జిఎ వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకొని ప్రజా పోరాటాల్లో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. కాగా వార్షికోత్సవాలు జరగబోతున్న నేపథ్యంలో ఏజెన్సీలో ప్రాంతంలో హై ఎలర్ట్ నెలకొంది. పోలీసులు అటవీ ప్రాంతాలను జల్లెడపడుతున్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉంటున్నారు.





## బి.ఎస్.పి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకలను బహుజన సమాజ్ పార్టీ కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు, కాంపాటి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లడుతూ భారతదేశంలో పీడిత ప్రజల కోసం, మనువాదులకు వ్యతిరేకంగా ఉద్యమించి, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం, సమానత్వం కోసం అచం చలమైన కృషి చేసిన మహానుభావుడు, తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారతదేశ మహిళలకు బహుజన సమాజానికి మొట్టమొదట విద్యను అందించిన పోరాట దీశాలి , సంఘసంస్కర్త, నేడు భారతదేశ ప్రజలు అన్ని రంగాలలో రాణిస్తూ స్వేచ్ఛను అనుభవిస్తున్నారు అంటే ఆ మహానుభావుని త్యాగఫలమే, ఆయనే ప్రజల చేత మహాత్మునిగా పిలువబడిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే ఆ మహానుభావుని ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు రాయల శ్రీనివాస్, స్వరూప రాణి, బొక్క దయాకర్, రాజరత్నం, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పూనెం రమేష్ అరెస్టు అక్రమం- జె సీతారామయ్య

ఇల్లందు టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ ను గురువారం సాయంత్రం ఇల్లెందు మండలం ఎల్లాపురం సమీపంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని ప్రజాస్వామ్య వాదులంతా ఈ అక్రమ అరెస్టును ఖండించాలని ఆయన కోరారు. పూనం రమేష్ బాబు ఆదివాసి,పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న నాయకుడని, ఆదివాసి,గిరిజన, దళిత, పీడిత పేద ప్రజల పక్షాన పోరాడటం పోలీసులకు తప్పుగా కనిపించిందా అని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ ను అరెస్టు చేయడం అక్రమమని ఆయనకు ఎలాంటి హాని తలపెట్టకుండా విడుదల చేయాలని సిపిఐ(ఎం. ఎల్) న్యూ డెమొక్రసీ ఏరియా కమిటీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు.

# సింగరేణి స్థలం కబ్జాకు యత్నం









**క్వార్టర్ల మధ్యలో నుంచి రహదారిగా మార్చిన ప్రబుద్ధుడు**

**ప్రైవేటు పార్కింగ్ స్థలంగా వాడుకుంటున్న కబ్జాదారుడు**

**వాహనాల రాకపోకల కోసం ర్యాంపు నిర్మాణం**

**ప్రహరీ గోడ నిర్మించని సింగరేణి అధికారులు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కబ్జాకు కాదేది అనర్హమని నిరూపిస్తున్నారు కొందరు ప్రబుద్ధులు. ఏకంగా సింగరేణి స్థలం నుండి ఒక రహదారినే తయారు చేశాడు సదరు కబ్జాదారుడు. కొత్తగూడెంలోని ఆర్టిఏ ఆఫీస్ వెనుక భాగంలో గల సింగరేణి పాత క్వార్టర్ల కు సంబంధించిన ప్రహరీ గోడని కూలగొట్టారు. ఒక వీధి నుండి మరొక వీధికి వెళ్లేందుకు దాన్ని రహదారిగా మార్చేశారు కబ్జాదారులు. ఏకంగా ఆ స్థలంలోకి వాహనాలు వెళ్లేందుకు ఒక రాంపును సైతం నిర్మించారు. ఆ స్థలంలో ప్రైవేటు వాహనాలను సైతం నిలుపుతున్నారు. నెమ్మదిగా వాహనాలను నిలిపి ఎవరి దృష్టి దానిమీద పడకుండా ఉంటే, ఆ స్థలంలో నిర్మాణాలు చేపట్టేందుకు కబ్జాదారులు ప్రయత్నిస్తున్నారని సమాచారం. సింగరేణి ఉన్నతాధికారులు సింగరేణి ఆస్తులు, స్థలాలు కబ్దాదారుల నుండి కాపాడేందుకు ఎన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నప్పటికీ, మరొక పక్క కబ్జాదారులు మాత్రం అత్యంత తెలివిగా, చాకచక్యంగా సింగరేణి స్థలాలను, ఆస్తులను కబ్జాలు చేసేస్తున్నారు. సింగరేణి అధికారులు కబ్జాకి గురవుతున్న ఈ స్థలంపై దృష్టి పెట్టి స్థలంచుట్టూ కబ్జాదారులు కూలగొట్టిన గోడల స్థానంలో ప్రహరీ నిర్మించి సింగరేణి ఆస్తులను కాపాడాలని పలు కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

## సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది





కార్మికుల సమస్యలపై ఏఐటియూసి యూనియన్‌తో సమీక్షా సమావేశం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కార్మికుల పలు సమస్యలపై డైరెక్టర్ (పి అండ్ పి) పా వేంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన కొత్తగూడెం ఇల్లెందు క్లబ్‌లో గురువారం గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) రాష్ట్ర అధ్యక్షులు వి.సీతారామయ్య ,జనరల్ సెక్రెటరీ కె. రాజ్ కుమార్, ఇతర తొమ్మిది ఏరియాల నాయకులతో 50వ నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశాన్ని ఉద్దేశించి గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుందని తెలిపారు. అదే విధముగా ఏఐటియూసి గుర్తింపు సంఘం గా ఎన్నిక అయ్యాక జరుగుతున్న మొదటి, సంస్థలో 50 నిర్మాణాత్మక సమావేశం సంధర్భముగా శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు వివిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (పి.పి) పా .వేంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన ఉద్యోగుల డిమాండ్ల పై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడం జరిగింది.దీనిలో భాగంగా ఎన్ .సి.డబ్ల్యూ.ఏ పరిధిలోకి రాని అన్ని అలవెన్సులు పెంచాలని, కార్మికులందరికీ కొత్త ఇన్సెంటివ్ పాలసీని ప్రవేశపెట్టాలని, ప్లే డేస్, పిహెచ్‌డిలలో ఎన్-1 పాలసీని రద్దు చేయాలని, 2000 ర్యాంక్‌తో సంబంధం లేకుండా ప్రస్తుత మెరిట్ స్కాలర్‌షిప్ 57 స్లాట్‌లకు చెల్లించాలని, మెరిట్ స్కాలర్‌షిప్‌ను రూ. 50,వేలకు పెంచాలని..కోల్ బెల్ట్ ఏరియాలో ఉన్న రామగుండంలోని మెడికల్ కాలేజీలో సింగరేణియన్లకు 25% ఎంబిబిఎస్ సీట్లు రిజర్వ్ చేయాలని చర్చించారు.అదేవిధంగా కార్పోరేషన్ మెడికల్ బోర్డ్ ద్వారా అండర్ గ్రౌండ్ కి అనర్హులుగా ప్రకటించిన మైనింగ్ సిబ్బంది, ట్రేడ్స్‌మెన్, ఈ.పి.ఆపరేటర్లు (సర్టిఫికెట్ హోల్డర్లు) కు సూటబుల్ జాబ్ అందించాలని, ఉపరితలంపై తగిన పని ఇవ్వాలని, సింగరేణి లో తొలగించబడిన జే.ఎం.ఇ.టి లను, ఇతరులందరిని పునరుద్ధరించాలని,ప్రైవేట్ ఏజెన్సీలకు బదులుగా, సింగరేణి లోని అన్ని క్యాంటీన్ లను నాణ్యత, తగు పరిమాణంతో యాజమాన్యమే నిర్వహించాలని,క్యాంటీన్ ఖర్చు కోసం ప్రతి ఉద్యోగికి రోజుకు రూ.25/- అందించాలని, కాంట్రాక్ట్ఔట్ సోర్సింగ్ కార్మికులకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు.కేడర్ స్కీమ్, ప్రమోషన్ పాలసీని సర్వే స్టాఫ్, కెమిస్ట్‌లు (క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్), ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, పారా-మెడికల్ స్టాఫ్, పిఏలు, వర్క్‌షాప్ లలో మెల్టర్‌లుగా, క్లర్క్‌లలో (2019 మార్గదర్శకాల ప్రకారం) ఈపి ఆపరేటర్లు (గ్రేడ్ డి నుండి సి కి, అదేవిధంగా (గ్రేడ్ సి నుండి బి కి సమయానుకూల ప్రమోషన్లలో పదోన్నతి కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని డిపెండెంట్ ఉద్యోగ కేసులతో సహా వంచన, విజిలెన్స్ కేసులలో జప్తు చేయబడిన మొత్తాన్ని సమీక్షించి, క్లియర్ చేయాలని,మెషిన్ మైనింగ్, సెమీ మెకనైజ్డ్ మైనింగ్ విభాగాలకు ట్రేడ్స్‌మెన్ హెల్పర్‌లను కేటాయించాలని, యూ జి పనిలో ట్రేడ్స్‌మెన్ కోసం అధికార పరిధిని నిర్వచించాలని చర్చించారు. చర్చించిన అంశాలపై త్వరలో సానుకూలముగా నిర్ణయం తీసుకుంటామని డైరెక్టర్ (పి.పి), 'పా' జి. వేంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో యజమాన్యం తరపున జిఎం( పర్సనల్) ఐఆర్,పిఎం కవిత నాయుడు, జిఎం(ఐఈ) టి.సురేష్ బాబు, జిఎం(ఫైనాన్స్) ఎం.సుబ్బా రావు, జిఎం(యూజి మైన్స్) వై. రఘు రామి రెడ్డి, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.శ్రీనివాస రావు, ఏసిఎంఓ ఎం.ఉష, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, రాజ గోపాల్ మరియు ఇతర అధికారులు గుర్తింపు సంఘం తరపున (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, నాయకులు వై.రాంగోపాల్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ స్వామి అయ్యప్ప దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా కొత్వాల శ్రీనివాసరావు

### శ్రీ స్వామి అయ్యప్ప వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మండలపూజ

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** పాల్వంచ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థాన శ్రీ స్వామి అయ్యప్ప వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మండల పూజ మహోత్సవాలు గత మూడు రోజుల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మండల పూజలో భాగంగా బొల్లోరిగూడెం నుండి పాల్వంచ అయ్యప్ప దేవస్థానం వరకు నగర పురవీధులలో స్వాములు నగర సంకీర్తన అంగరంగ వైభవంగా నిర్వహించారు.. నగర సంకీర్తన కార్యక్రమంలో స్వాములు భక్తి పాటలతో, నృత్యాలు, అనంతరం ఆలయ ప్రధాన పూజారి నంబూద్రి మాధవన్, బృందావన నరసింహమూర్తి ఆధ్వర్యంలో అయ్యప్ప మండల పూజ కార్యక్రమాల్లో భాగంగా హోమగుండం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 5వేల మంది పైగా అయ్యప్ప స్వాములు పాల్గొనడం జరిగింది.. అయ్యప్ప మాలదారులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూసిన స్థానిక సిఐ వి.వినయ్‌కుమార్, ఎస్ఐ సుమన్, పోలీస్ వారు తగు ఏర్పాట్లు చేయడంతో పాటు, మున్సిపల్ వారు, పాల్వంచ అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి మలదారులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

### దేవస్థాన నూతన కమిటీ అధ్యక్షులుగా కొత్వాల

ఈ సందర్భంగా దేవస్థాన నూతన కమిటీని ఎన్నుకున్నారు. కొత్వాల శ్రీనివాస్‌రావు, మెడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, శ్రీను గురు స్వామి, కనగల రాంబాబు, కాల్వ భాస్కర్‌రావు, బండి లక్ష్మణ్, మేరెడ్డి వేమ రెడ్డి, నుతన కమిటి



అధ్యక్షులుగా కొత్వాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బేతంశెట్టి వెంకట్, కొంచాడా సత్యం, అక్కినేని సతీష్, ఎన్ పి చారి వర్కింగ్ ప్రెసిడెంట్, మేరెడ్డి వేమారెడ్డి, వైస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, బండి నాగభూషణం, బిఎన్.చారి, ప్రధాన కార్యదర్శి, కనగాల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు, భోగిని శ్రీను, రెడ్డి మల్ల మణికంఠ, గాజుల కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, మల్లెల నాగేందర్, ముదిగొండ వెంకన్న, మాలోతు రమేష్, ప్రచార కార్యదర్శులు, అయినాల నరేష్, మామిడి ప్రదీప్ కుమార్, గుంట్రు వేణు, దుర్గ ప్రసాద్ స్వీట్ మ్యాజిక్, కోశాధికారి. సామ మాసిరెడ్డి, ఉప కోశాధికారులు, ఫారెస్ట్ ప్రసాద్, నవభారత్ ఆనంద్. ఉత్సవ కమిటీ సభ్యులు, పట్నం శెట్టి వినయ్, మనోహర్ నాయక్, పరిమి నాగభూషణం, భూక్య లక్ష్మోజి, చెరుకూరి పార్వతి, బట్టు మంజుల, వెంపటి సందీప్, కోరే కృష్ణ, పాల పోశం రమణ, దొంగల కృష్ణ, భూక్య నాగేశ్వరరావు, అన్నదాన కమిటీ సభ్యులుగా గుండు రాజు, దామెర్ల రాంబాబు, సాయిని మహేందర్, తమ్మినేని వెంకటకృష్ణ, దేశినేని సంతోష్‌రావు, భూక్య సాయి కృష్ణ, బొల్లం రఘు, బిఎస్ఎస్ చక్రవర్తి, చల్లా లింగయ్య, బానోత్ రవి, బొత్స శంకర్, మేరెడ్డి శ్రీకాంత్, మంద శీను, కంచర్ల రామారావు, ఆరెళ్ళ గోవిందయ్య, కిలారు నానిలను ఎన్నుకున్నారు.

# పోటు ప్రసాద్ సిపిఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

### చంద్ర నరేంద్ర కుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పోటు ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ స్నేహశీలి మృదుస్వభావి పోటు ప్రసాద్ అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని అన్నారు.అయన కార్మిక వర్గాన్ని బలోపేతం చేస్తూ వారి సమస్యలపై అనేక కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు.సిపిఐ పార్టీని మారుమూల గ్రామాల వరకు విస్తృతం చేయడంలో ప్రసాద్ కృషి మరవలేనిదన్నారు. ఎలాంటి ఆడంబరాలకు తావు లేకుండా సాదా సీదాగా జీవితాన్ని గడిపారని,ఆయన ఆచరణలు భావజాలం ఎందరికో స్ఫూర్తిదాయకమని తెలిపారు. పోటు ప్రసాద్ అకాల మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని అయన ఆశయ సాధనకు కృషి చేయాలని నరేంద్ర కుమార్ కోరారు.సిపిఐ జూలూరుపాడు మండల సమితి సభ్యులు,నాయకులు శుక్రవారం ఖమ్మంలో జరిగే పోటు ప్రసాద్ అంతిమయాత్రలో పాల్గొనవలసిందిగా సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా, యలంకి మధు, వలమల సామేలు, నిమ్మటూరి లచ్చయ్య, గార్లపాటి శివకృష్ణ, కంచర్ల రాఘవేంద్రరావు, పత్తిపాటి మహేష్, బొల్లు లక్ష్మయ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

### వ్యాపారుస్తుల సమావేశంలో సూచనలు చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్మన్ దమ్మాలపాటి






**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం అత్యంత ప్రమాదకర మైనదని, ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని వెంటనే ప్లాస్టిక్ కవర్ల వాడకాలను మానుకోవాలని మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా గురువారం స్థానిక మున్సిపాలిటీలో వ్యాపారస్తులతో కలిసి కమిషనర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లందు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు వ్యాపారస్తులు అందరు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ జీవనానికి అత్యంత ప్రమాదకరమని తెలిపారు.అనంతరం కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు ఇల్లందు పట్టణమంతా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం నింపుతామని తెలిపారు.కాలుష్యాన్ని నివారించాలంటే ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడకుండా వాటి స్థానంలో గుడ్డ సంచులను వాడాలని కోరారు. కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, మున్సిపల్ సిబ్బంది వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగండి





### డి.యస్.పి షేక్ అబ్దుల్ రెతహమాన్

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. గురువారం కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ అధ్వర్యంలో జిల్ల స్థాయి చెకుముకి సంబురాలు ప్రతిభా పరీక్ష మరియూ క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. జిల్ల వ్యాప్తంగా 21 మండలాలనుండి 60 పాఠశాలల టీములు మొత్తంగా 180 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రశ్నాపత్రాల ఆవిష్కరణ ప్రభుత్వ పరీక్షల సహాయకమీషనర్ యస్.మాధవరావు, కొత్తగూడెం మండల విద్యాధికారి యం.ప్రభుదయాల్ చేతులమీదుగా ఆవిష్కరించారు.

బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కొత్తగూడెం డి.యస్.పి అబ్దుల్ రెహమాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాతియుగము, ఆదియుగము, ఆధునిక యుగములలో మానవుడు పుట్టినప్పటి నుండి తాను జీవించిన, కాలక్రమేణ తాను ఎదిగిన జీవితాల విషయాలను విద్యార్థులకు వివరించారు. నేటి శాస్త్ర సాంకేతిక యుగంలో విద్యార్థులు యువకులు సెల్ ఫోన్ లకు బానిసలవుతున్నారని గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్నెంచుకొని ఇష్టపడి చదువుతూ ఉన్నత స్థానాలకెదగాలన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన పాఠశాలల విద్యార్థులు

ప్రథమ బహుమతి గవర్నమెంటు విభాగం ఇంగ్లీషు మీడియం సెయింట్ మేరీస్ హైస్కూల్, ప్రైవేటు విభాగం ఇంగ్లీషు మీడియం–త్రివేణి హైస్కూల్ కొత్తగూడెం, రెసిడెన్షియల్ విభాగం ఇంగ్లీషు మీడీయం టి.జి.యం.ఆర్.యస్.అశ్వారావుపేట, తెలుగుమీడియం విభాగం– జడ్.పి.హెచ్.యస్, రామానుజం, ద్వితీయ బహుమతి గవర్నమెంట్ హైస్కూల్ టేకులపల్లి, జవహర్ విద్యాలయం అశ్వారావుపేట, టి.జి.ఆర్.యస్.జెసి(జి) బూర్గంపాడు, జడ్.పి.హెచ్.యస్.రుద్రంపూర్, తృతీయ బహుమతి జడ్.పి.హెచ్.యస్ సత్యనారాయణపురం, మానసవికాస్ హైస్కూల్ కొత్తగూడెం టి.జి.యస్.డబ్ల్యు ఆర్.యస్ మందలపల్లి, జడ్.పి.హెచ్.యస్., ములకలపల్లి విద్యార్థులు సాధించారు. ప్రథమ బహుమతి ప్రతి విద్యార్థి కి 600 నగదు, ద్వితీయ బహుమతి 400, తృతీయ బహుమతి 300 చొప్పున నగదు బహుమతి ప్రశంసా పత్రాలు డి.యస్.పి బహుకరించటం జరిగింది. ప్రథమస్థానం పొందిన విద్యార్థులు డిశంబరు 14, 15, 16 తారీఖులలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అదిలాబాద్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు జిల్ల అధ్యక్షులు వీరభద్రం, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఏ.కస్తూరి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బండిలక్ష్మన్, జిల్ల ప్రత్యేక ఆహ్వానితులు నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాఇసుజాత, గౌరవాధ్యక్షులు మండవసుబ్బారావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి మోహనరావు, తిరుపాలు వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఐఎన్‌టియుసి నాయకులు



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును ఐఎన్‌టియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సింగరేణి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, నరసింహారెడ్డి, సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకర్రావు, జనరల్ సెక్రటరీ వికాస్‌కుమార్‌యాదవ్, ఆల్బర్ట్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 29 నవంబర్ 2024

# అరెం భద్రమ్మ చిత్రపటానికి తెలుగుదేశం నాయకుల నివాళి





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) –**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అరెం రామయ్య మాతృమూర్తి భద్రమ్మ ఇటీవల వృద్ధాప్యంతో మృతి చెందారు. గురువారం భద్రమ్మ దశదిన కార్యక్రమాన్ని ఒంటి గుడిసె గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెదేపా రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు,రోకటి రంగారావు, చెరుకూరి చలపతి, తాత సుధాకర్, పోలూరి రామారావు పాల్గొని భద్రమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆరెం రామయ్య,ఏన్కూరు మాజీ ఎంపీపీ అరెం వరలక్ష్మి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జె జనార్దన్ రావు, తాలూరి అప్పారావు, చలమల గోవిందు, రొకటి నరసింహారావు, జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు సుగుణారావు, మోదుగు గోవర్ధన్, కోట కుమార్, మంద దేవేందర్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# దళ కమాండర్ పూనెం రమేష్ ను కోర్టులో హాజరు పరచాలి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి( దళ కమాండర్ ) కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, మండల కార్యదర్శి తోటకూరి సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. పేద ప్రజల కోసం పేద ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పనిచేస్తుందని రమేష్ గిరిజన కుటుంబంలో జన్మించి పేద ప్రజల కోసం పనిచేస్తున్న సమయాన పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సోషనీయమని అన్నారు.రాష్ట్రంలో దేశంలో పేద ప్రజలపై దౌర్జన్యాలకు, దోపిడీలకు పాల్పడుతూ అధికార పార్టీల అండదండలతో ప్రజలపై పెత్తనం చేస్తున్న వారిని ఏమనకుండా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకుండా ప్రజల పక్షాన పోరాడుత ున్న ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పూను కోకుండా శాంతియ ుతంగా ప్రజలలో తలలో నాలుకల పనిచేస్తున్న రమేష్ ను కొంత కాలం నుండి వెంటాడుతూ గురువారం అక్రమంగా అరెస్టు చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ అరెస్టును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఖండించాలని వారు ఒక ప్రకటనలో కోరారు.

# గంజాయి పట్టుకున్న పోలీసులు

**టేకులపల్లి (సూర్య మేజర్)–**
టేకులపల్లి మండల పోలీసులు గురువారం సాయంత్రం కారుకొండ క్రాస్ రోడ్ వద్ద వాహన తానికీలో తొమ్మిది కిలోల గంజాయిని పట్టుకున్నారు. మోటార్ సైకిల్ మీద వస్తున్న ఇద్దరు వ్యక్తులను తనికీ చేయగా తిరుమలగిరి, కొడకండ్ల కి చెందిన ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్పై 9 కిలోల గంజాయి తో సహా పట్టుకున్నారు. డొంకరాయి నుంచి కొడకండ్ల కి గంజాయి తరలిస్తున్నారని ముద్దాయిలు తెలపినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పోగుల సురేష్ తెలిపారు.

# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు

**ములకలపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –**







మండలపరిధిలోని జగన్నాధపురం నరసాపురంలోని కట్ట మైసమ్మ గుడి దగ్గర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమం గురువారం నిర్వహిం చారు. ఈ కార్య క్తమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న హాజరైయ్యారు. ఈ సందర్భంగా కన్నుల పండుగగా ఎంతో ఆనందోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.